TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
బుధవారం జూలై 31,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం జూలై 31,2024 పేజీలు :16 వెల :రూ 6/-


## తిరిగి భారాసలోకి గద్వాల ఎమ్మెల్యే



2

# రుణమాఫీ 2.0

రూ. 190.01కోట్లు
: 6.4 లక్షల మంది రైతులకు లబ్ది



## రుణమాఫీ దేశ చరిత్రలో రికార్డు

**20 ఏళ్ళు మేమే**

-రైతుల ఖాతాల్లో 12,289 కోట్లు జమ
-10.84 లక్షల మంది రైతులకు రుణమాఫీ వర్తింపు
-రూ.లక్షన్నర లోపు రుణాలన్నీ మాఫీ
-పేదలకు మేలు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. "గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం." అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు. గతం కంటే భిన్నంగా రైతు భరోసా విధివిధానాలు: వివరాలు 2 పేజీలో



హృదయ విదారకం
చెట్ల పొదల్లో పసికందులు
కనిపించే చేయి ఎవరిదో
బురద ఊబిలో కనిపించని శరీరాలెన్నో

# ప్రకృతి ప్రకోపం... వయనాడ్ విలయం

**123 మంది**





శిథిలాల కింద మరో వెయ్యి మంది
600 మంది వలస కార్మికులు గల్లంతు
మట్టి చరియలు విరిగిపడి 123 మంది మృతి
128 మందికి గాయాలు
98 మంది ఆచూకీ గల్లంతు
బురదలో కూరుకుపోయిన వందల మంది
భారీ వర్షాలకు వయనాడ్ జిల్లా అతలాకుతలం
ఇళ్లు, వంతెనలు ధ్వంసం

**వయనాడ్ అక్షరవిజేత**

ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైన వయనాడ్‌లో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. ఇప్పటికే 123 మంది చనిపోయినట్లు గుర్తించారు. వరద, బురద ప్రవాహంలో కొందరు కొట్టుకుపోవడంతోపాటు శిథిలాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డ్రోన్లు, జాగిలాలతో గల్లంతైన వారి కోసం అన్వేషణ సాగుతోంది. ఈ క్రమంలో శిక్షణ పొందిన ఆర్మీ శునకాలను కూడా రంగంలోకి దించుతున్నారు. శిక్షణ పొందిన బెల్జియన్ మాలినోయిస్, లాబ్రడార్, జర్మన్ షపర్డ్ జాతికి చెందిన స్నిఫర్ డాగ్‌లను సైన్యం రంగంలోకి దించుతోంది. మానవ అవశేషాలతోపాటు మట్టిలో కూరుకుపోయిన వారి శ్వాసను కూడా అవి పసిగట్టగలవు. యూపీలోని మీరట్‌లో ఉన్న రీమౌంట్ వెటర్నరీ కార్ప్స్ సెంటర్‌లో ఎన్నో ఏళ్ళుగా వీటికి శిక్షణ ఇచ్చినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. కేరళ ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు వాటిని రప్పిస్తున్నామని సైన్యాధికారులు వెల్లడించారు. గతంలో కవలప్పారా, పుతుమాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో శిథిలాల

# కదం తొక్కిన ఆశా కార్యకర్తలు

సమస్యలపై సీఎఫ్‌డబ్ల్యూ కార్యాలయం ముట్టడి
పోలీసులతో వాగ్వాదం.. తోపులాట

**అక్షరవిజేత తెలంగాణ**

కోఠిలోని సీఎఫ్‌డబ్ల్యూ కార్యాలయం బయట రోడ్డుపై బైఠాయించిన ఆశా కార్యకర్తలు తమ డిమాండ్ల సాధనకు ఆశా కార్యకర్తలు మంగళవారం కదం తొక్కారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలి వచ్చారు. హైదరాబాద్ కోఠి డీఎంహెచ్‌ఎస్ క్యాంపస్ ఆవరణలోని రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్(సీఎఫ్‌డబ్ల్యూ) కార్యాలయం ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ఆశాలకు స్థిరవేతనం రూ.18వేలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు మొత్తం 24 డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తమకు సంబంధించి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన, గతంలో సీఎఫ్‌డబ్ల్యూ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 9 గంటలకే డీఎంహెచ్‌ఎస్‌కు చేరుకున్న పోలీసులు... అక్కడికి వచ్చిన 200 మందికి పైగా ఆశాలను వచ్చినవారిని వచ్చినట్లే వాహనాల్లో నగరంలోని వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అయినా వారి రాక కొనసాగుతూనే ఉండగా ఉదయం 11 గంటల ప్రాంతంలో సంఘం అధ్యక్షురాలు పి.జయలక్ష్మి నేతృత్వంలో పెద్దఎత్తున ప్రదర్శన అక్కడికి



చేరుకొంది. ప్రధాన ప్రవేశద్వారం వద్ద పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. వారు అక్కడే రోడ్డుపై బైఠాయించి ఆందోళన కొనసాగించారు. క్రమంగా అక్కడికి చేరుకుంటున్న ఆశా వర్కర్లను కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వివరాలు 2 పేజీలో

# ఇద్దరు అమ్మలున్నా అనాథను

పేదరికం కన్నతల్లి పేగుబంధాన్ని తెంచింది..
పెంచిన తల్లి ప్రేమను మసకబార్చింది.. చిన్నారిని శిశు గృహకు చేర్చింది



**అక్షరవిజేత తెలంగాణ**

మహబూబ్‌నగర్‌కు చెందిన లింగం, రేణుక దంపతులకు రోజుకూలి జీవనాధారం. వారికి ఇద్దరు కుమార్తెలు... ఆమె మూడోసారి గర్భం దాల్చిన నాలుగు నెలలకే భర్త లింగం అనారోగ్యంతో మృతి చెందారు. అసలే పేదరికం... ఆపై భర్త కూడా దూరమయ్యారు. ఊబిలో కూరుకుపోతున్న మనిషిపై రాళ్లు పడినట్లుగా తయారైందామె పరిస్థితి. బంధువుల సాయంతో ఎలాగోలా జీవించసాగింది. 11 నెలల కిందట ఆమెకు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో పండంటి ఆడబిడ్డ జన్మించింది. వివరాలు 2 పేజీలో



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# అప్పులకు విముక్తి.. రైతుల ఖాతాల్లో రూ.6,190 కోట్లు జమ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత

రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. 'గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం." అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు.

**గతం కంటే భిన్నంగా రైతు భరోసా విధివిధానాలు: తుమ్మల**

గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు." రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం. ఆగస్టులో రూ.2 లక్షల్లోపు ఉన్న రుణమాఫీని కూడా అమలు చేస్తాం. పంటలబీమా ద్వారా రైతులకు అండగా ఉంటాం. త్వరలోనే గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు రూపొందిస్తాం. ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నాం. అనేక రాష్ట్రాలకు పామాయిల్ సరఫరా చేసే స్థాయికి మనం చేరాలి. రైతేరాజు అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్థం చెబుతోంది" అని తుమ్మల అన్నారు.

**అందరూ అనుమానించారు..కానీ,: భట్టి**

రాహుల్ గాంధీ హామీలు ఇచ్చినప్పుడు అందరూ అనుమానాలు వ్యక్తం చేశారని, వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ రుణమాఫీ చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతుల మేలుకోరే రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో విడతగా రుణమాఫీ పొందిన లబ్ధిదారులకు ఆయన అభినందనలు తెలిపారు.

# కదం తొక్కిన ఆశా కార్యకర్తలు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత

తమ డిమాండ్ల సాధనకు ఆశా కార్యకర్తలు మంగళవారం కదం తొక్కారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలి వచ్చారు. హైదరాబాద్ కోఠి డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలోని రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్(సీఎఫ్‌డబ్ల్యూ) కార్యాలయం ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ఆశాలకు స్థిరవేతనం రూ.18వేలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు మొత్తం 24 డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తమకు సంబంధించి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన, గతంలో సీఎఫ్‌డబ్ల్యూ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 9 గంటలకే డీఎంహెచ్ఎస్‌కు చేరుకున్న పోలీసులు... అక్కడికి వచ్చిన 200 మందికి పైగా ఆశాలను వచ్చినవారిని వచ్చినట్లే వాహనాల్లో నగరంలోని వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అయినా వారి రాక కొనసాగుతూనే ఉండగా ఉదయం 11 గంటల ప్రాంతంలో సంఘం అధ్యక్షురాలు పి.జయలక్ష్మి నేతృత్వంలో పెద్దఎత్తున ప్రదర్శన అక్కడికి చేరుకొంది. ప్రధాన ప్రవేశద్వారం వద్ద పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. వారు అక్కడే రోడ్డుపై బైఠాయించి ఆందోళన కొనసాగించారు. క్రమంగా అక్కడికి చేరుకుంటున్న ఆశా వర్కర్లను కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాయంత్రం వరకు నిరసన కొనసాగింది. ట్రాఫిక్ స్తంభించగా వేరే మార్గాల ద్వారా మళ్లించారు. పోలీసుల జోక్యంతో సంఘం అధ్యక్షురాలు జయలక్ష్మి నేతృత్వంలో ప్రతినిధి బృందం లోనికి వెళ్లగా కమిషర్ ఆర్.వి.కర్ణన్ లేరు. ఆయన వచ్చే వరకు కదిలేది లేదంటూ ప్రతినిధులు కార్యాలయం ఎదుట బైఠాయించారు. మరోవైపు తమ నాయకుల రాక కోసం నిరీక్షిస్తూ మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పలువురు ఆశాలు ఒక్కసారిగా ప్రవేశద్వారాన్ని, అడ్డొచ్చిన పోలీసులను తోసుకుంటూ క్యాంపస్ ఆవరణలోకి ప్రవేశించి సీఎఫ్‌డబ్ల్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. తోపులాటలో పలువురు ఆశాలు, మహిళా పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ప్రధాన ప్రవేశద్వారాన్ని పోలీసులు తెరిచినా ఆశాలు మాత్రం రోడ్డుపైనే నిరసన కొనసాగించారు. ఆశా వర్కర్ల సమస్యలపై గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం కూడా తీవ్ర నిర్లక్ష్య వైఖరితో ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ సమావేశాల్లోనే రూ.18వేల స్థిరవేతనం నిర్ణయించాలన్నారు. సాయంత్రం కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆందోళన చేస్తున్న ఆశాల వద్దకు వచ్చి డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు 5 గంటల సమయంలో ఆందోళనను విరమించారు.

# వయనాడ్‌లో మృత్యుఘోష.. రంగంలోకి ఆర్మీ శునకాలు

**అక్షరవిజేత వయనాడ్ అక్షరవిజేత**

మొదటిపేజీ తరువాత



ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైన వయనాడ్‌లో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. ఇప్పటికే 123 మంది చనిపోయినట్లు గుర్తించారు. వరద, బురద ప్రవాహంలో కొందరు కొట్టుకుపోవడంతోపాటు శిథిలాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డ్రోన్లు, జాగిలాలతో గల్లంతైన వారి కోసం అన్వేషణ సాగుతోంది. ఈ క్రమంలో శిక్షణ పొందిన ఆర్మీ శునకాలను కూడా రంగంలోకి దింపుతున్నారు. శిక్షణ పొందిన బెల్జియన్ మాలినోయిస్, లాబ్రడార్, జర్మన్ షపర్డ్ జాతికి చెందిన స్నిఫర్ డాగ్‌లను సైన్యం రంగంలోకి దించుతోంది. మానవ అవశేషాలతోపాటు మట్టిలో కూరుకుపోయిన వారి శ్వాసను కూడా అవి పసిగట్టగలవు. యూపీలోని మీరట్‌లో ఉన్న రీమౌంట్ వెటర్నరీ కార్ప్స్ సెంటర్‌లో ఎన్నో ఏళ్లుగా వీటికి శిక్షణ ఇచ్చినట్టు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. కేరళ ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు వాటిని రప్పిస్తున్నామని సైన్యాధికారులు వెల్లడించారు. గతంలో కవలప్పారా, పుతుమాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో శిథిలాల కింద ఉన్న మృతదేహాలను బయటకు తీసేందుకు ఆర్మీ శునకాలు సహాయం అందించాయని చెప్పారు.

**కేరళను వెంటాడుతున్న 'వరుణుడి' భయం..**

ఇప్పటికే వరదలతో అతలాకుతలమవుతున్న కేరళ జిల్లాలకు భారీ వర్షసూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా కొండచరియలు విరిగిపడిన ఘటనతో ఉక్కిరిబిక్కిరైన వయనాడ్‌కు భారీ వర్షసూచన ఉన్నట్లు వెల్లడించింది. వయనాడ్‌తోసహా మలప్పురం, కొలికోడ్, కన్నూర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లాం జిల్లాలు మినహా మిగతా అన్ని ప్రాంతాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. 24గంటల వ్యవధిలో 20సెం.మీ కంటే ఎక్కువ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటే రెడ్ అలర్ట్ జారీ చేస్తారు. 11 సెం.మీ నుంచి 20సెం.మీ వర్షపాతాన్ని ఆరెంజ్ అలెర్ట్‌గా పరిగణిస్తారు. 6 నుంచి 11 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలను ఎల్లో అలర్ట్‌గా పేర్కొంటారు.

# తిరిగి భారాసలోకి గద్వాల ఎమ్మెల్యే

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత

కేటీఆర్‌తో సమావేశమైన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చిత్రంలో... భారాస ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డా.కె.సంజయ్, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, పద్మారావు, తలసాని, ప్రశాంత్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి

రాష్ట్ర రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి... శాసనసభలోని ప్రతిపక్ష నేత కేసీఆర్ కార్యాలయంలో మంగళవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, పద్మారావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, కౌశిక్‌రెడ్డి తదితరులు ఆయన్ని సాదరంగా లోనికి ఆహ్వానించారు. కేటీఆర్‌తో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని కృష్ణమోహన్‌రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంగా... గద్వాల ఎమ్మెల్యే తిరిగి భారాస గూటికి చేరనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

కాంగ్రెస్‌లో చేరిన అనంతరం స్థానికంగా ఆ పార్టీ నేతలతో ఎమ్మెల్యేకు సమస్యలు ఎదురయ్యాయని తెలుస్తోంది. గద్వాల కాంగ్రెస్ నాయకులు కొందరు కృష్ణమోహన్‌రెడ్డి చేరికను బహిరంగంగానే వ్యతిరేకించారు కూడా. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో సమన్వయం లోపించి... కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే తాజాగా భారాసలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. భారాసను వీడిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా తిరిగి సొంత గూటికి చేరతారని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

భారాస ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గంగులతో భేటీ అయిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భారాస ఎమ్మెల్యేలతో తెల్లం సమావేశం**

అసెంబ్లీలోని భారాస కార్యాలయంలోకి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం మంగళవారం వెళ్లారు. అక్కడున్న ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్ తదితరులతో సమావేశమయ్యారు. దీంతో తెల్లం కూడా కాంగ్రెస్‌ను వీడి, తిరిగి భారాసలోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే, ఈ విషయాన్ని ఆయన ఖండించారు. అసెంబ్లీ లాబీలో తెల్లం వెంకట్రావు ఎదుట విలేకరులు ఇదే అంశాన్ని ప్రస్తావించగా... "భారాసలో కొందరు అల్పసంతోషులు ఉన్నారు. నా ఫొటో తీసి పార్టీ మారతారని ప్రచారం చేస్తున్నారు. చాలామంది భారాస ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ మంత్రుల ఛాంబర్లకు వచ్చి కలుస్తున్నారు. అంతమాత్రాన వారంతా పార్టీ మారే వారేనా? నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. కాంగ్రెస్‌తోనే నా ప్రయాణం" అని స్పష్టంచేశారు. ఇదే విషయాన్ని అసెంబ్లీ లాబీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద ప్రస్తావించగా... "కాంగ్రెస్ ఎమ్మెల్యేలెవరూ భారాస వైపు వెళ్లడం లేదు. అదంతా ఆ పార్టీ చేసుకుంటున్న ప్రచారం. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లోనే ఉంటారు. పాత పరిచయం కాబట్టి కలిసి ఉంటారు" అని కొట్టిపడేశారు.

# ఇద్దరు అమ్మలున్నా అనాథను

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటిపేజీ తరువాత

మంగళవారం మధ్యాహ్నం... స్థానిక అధికారి చంకలో ఉన్న ఓ 11 నెలల చిన్నారి గుక్కపట్టి ఏడుస్తోంది. ఆమెకు ఇద్దరు తల్లులు. పైగా వారిద్దరూ అక్కడే ఉన్నారు. ఒకరు నవమాసాలు మోసి, జన్మనిచ్చారు. మరొకరు అల్లారుముద్దుగా పెంచుకున్నారు. అయినా, ఆ బిడ్డ అనాథగా మారింది. శిశుగృహకు చేరింది. ఇదీ గుండెలు మెలిపెట్టే ఓ శిశువు కథ...

మహబూబ్‌నగర్‌కు చెందిన లింగం, రేణుక దంపతులకు రోజుకూలి జీవనాధారం. వారికి ఇద్దరు కుమార్తెలు... ఆమె మూడోసారి గర్భం దాల్చిన నాలుగు నెలలకే భర్త లింగం అనారోగ్యంతో మృతి చెందారు. అసలే పేదరికం... ఆపై భర్త కూడా దూరమయ్యారు. ఊబిలో కూరుకుపోతున్న మనిషిపై రాళ్లు పడినట్లుగా తయారైందామె పరిస్థితి. బంధువుల సాయంతో ఎలాగోలా జీవించసాగింది. 11 నెలల కిందట ఆమెకు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో పండంటి ఆడబిడ్డ జన్మించింది. ముగ్గురు పిల్లలను ఎలా పెంచాలో అర్థమవక అల్లాడింది. అప్పుడే.. హన్వాడ మండలం కొత్తపేటకు చెందిన చెన్నయ్య, మణెమ్మ దంపతులు అదే ఆసుపత్రిలో బంధువులను కలిసేందుకు వచ్చారు. రేణుక పరిస్థితిని తెలుసుకున్న ఆ దంపతుల హృదయం ద్రవించింది. సంతానం లేని తమకు దేవుడే కూతుర్ని ప్రసాదించాడేమోనంటూ ముద్దులొలికే బిడ్డను అక్కున చేర్చుకున్నారు. జెస్సికా అని పేరు పెట్టుకున్నారు. మేస్త్రీ పనిచేసే చెన్నయ్య... ప్రతినెలా కూతురు పుట్టిన తేదీన కేక్ కోసి పండగలా చేసేవారు.

**ఇసుక గూడులా కూలిన భవిత**

కూతురు ఆనందమే తన ఆనందంగా మలచుకున్న చెన్నయ్య... నాలుగు నెలల క్రితం గుండెపోటుతో ప్రాణాలు వదిలారు. ఈ అనూహ్య ఘటనతో జెస్సికాను చంకనెత్తుకుని మణెమ్మ... జడ్చర్ల మండలం ఉదండాపూర్‌లోని తన పుట్టినింటికి చేరింది. ఇళ్లల్లో పాచి పనులకు కుదిరింది. తల్లిదండ్రులేమో వృద్ధులు. పసిబిడ్డ పాలకు వారానికి రూ.600 అవుతోంది. దీంతో మణెమ్మ విధిలేని పరిస్థితిలో జెస్సికాను జడ్చర్ల పాతబజారులో ఉంటున్న సొంత తల్లి రేణుకకు అప్పగించేందుకు వెళ్లింది. ఇప్పటికే ఇద్దరు కూతుళ్లను పోషించలేకపోతున్నానని, మూడో బిడ్డను కూడా సాకడం తన వల్ల కాదని రేణుక నిస్సహాయత వ్యక్తం చేసింది. చివరికి... గుండె దిటవు చేసుకున్న ఇద్దరు తల్లులూ మహిళా శిశు సంక్షేమశాఖ అధికారుల శరణు కోరారు. తమ బిడ్డకు మీరైనా మూడుపూటలా పాలు తాగించండని వేడుకున్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 31,2024
హైదరాబాద్


## నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మన్ అరుణ చక్రవర్తుల




అక్షర విజేత పటాన్చెరు

నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మన్ గా సంగారెడ్డి పట్టణ శివారు బీరంగూడ కు చెందిన చక్రవర్తుల అరుణనియామకమయ్యారు. హైదరాబాద్ లో నీ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. అనంతరం జిల్లా చైర్మన్ గా ఎన్నికైన చక్రవర్తుల అరుణకు జాతీయ చైర్మన్ ఎం వి ఎల్ నాగేశ్వరరావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ నల్ల మాస శ్రీకాంత్ గౌడ్ కి చక్రవర్తుల అరుణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కన్స్యూమర్ రైట్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని స్పష్టం చేశారు.

## బీరంగూడ పోచమ్మ టెంపుల్ అమ్మవారికి వెండి చీరను అందించిన నందారం కుటుంబ సభ్యులు



అక్షర విజేత పటాన్చెరువు

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ లో ప్రతి ఏట నిర్వహించే మాదిరిగానే బీరంగూడ గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి చీరను వైస్ చైర్మన్ నందరం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అమ్మవారికి సుమారు నాలుగు కేజీల సిల్వర్ తో చేయించిన ప్రత్యేక అలంకరణ చీరను అమ్మవారికి అందించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పెద్ద ఎత్తున బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని ఈ సంవత్సరం మా కుటుంబ సభ్యులందరం కలిసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ వెండి చీరను అందించడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు.ప్రజలందరూ ఈ బోనాల మహోత్సవాలు జరుపుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ బోనాల ఉత్సవాల్లో బీరంగూడ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు అడ్డంగా దోరికాడు..!

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి




కాగజ్ నగర్ పట్టణం ద్వారక నగర్ కాలనీలో నివాసం ఉంటున్న సృజన్ ఆన్లైన్లో మట్కా ఆడుతున్నాడన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈదాడిలో సృజన్ను అదుపులోకి తీసుకొని ఒక ఫోన్, రూ.5వేల నగదు స్వాధనం చేసుకున్నారు. ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ మధు, రమేష్, ఇతర సిబ్బంది

## నేడు పురపాలక సంఘ సమావేశం... లీకులు పారిశుధ్యం లోపంపై గళం ఎత్తనున్న కౌన్సిలర్లు... గంగాభవానిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు!?

అక్షర విజేత చిలకలూరిపేట

గత నెల చిలకలూరిపేట పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో పురపాలక సంఘంలో గంగా భవాని అనే ఔట్సోర్సింగ్ ఉద్యోగి షరాఫ్ డిపార్ట్మెంట్లో లక్షల్లో అవినీతి చేసిందని సమాధానం చెప్పాలని టిడిపి ప్రతిపక్ష కౌన్సిలర్ సభ్యులు చైర్మన్ ను అడగుగా ఈనెల జరిగే కౌన్సిల్ సమావేశంలో పూర్తి వివరాలు చెప్తానని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అయితే గత నెలలో అడిగిన ప్రశ్నలకు ప్రస్తుతం జరిగే కౌన్సిల్ సమావేశాల్లో సమాధానాలు చెప్పకుండా దాటవేస్తున్నారు సదరు అధికారులు. చిలకలూరిపేట పురపాలక సంఘంలో ఈరోజు జరిగే కౌన్సిల్ సమావేశంలో గంగాభవాని విషయంపై టిడిపి ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు తీవ్ర దుమారం లేపే అవకాశాలు ఉన్నాయి.అలానే చిలకలూరిపేటలో లీకులు ప్రధాన సమస్యగా మారింది. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాలను అధికారులు నామాత్రంగా పరిగణిస్తూ అక్కడక్కడ మాత్రమే లీకులు చేసి మమ అనిపిస్తున్నారు. పట్టణంలో పారిశుద్ధ లోపం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్లలో లక్షలు చేసే పనులు కాకపోయినా వర్కర్ల చేత చేయించే ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాలను అధికారులు నామాత్రంగా పరిగణిస్తూ అక్కడక్కడ మాత్రమే లీకులు చేసి మమ అనిపిస్తున్నారు. పట్టణంలో పారిశుద్ధ లోపం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు కూడా పురపాలక సంఘంలో చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.ఎవరైనా కౌన్సిలర్ వెళ్లి ఫలానా వార్డులో పనుంది అంటే మాకు సిబ్బంది లేదని చేతులెత్తేస్తున్నారు సదరు అధికారులు. ఈ విషయాలపై నేడు చిలకలూరిపేట పురపాలక సంఘంలో తీవ్ర వాదోప వాదాలు జరిగే అవకాశాలున్నాయి.





# సున్నిపెంట రోడ్లపై ఆవులు తిష్ట





అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో రోడ్లపై ఆవుల మందలు తిష్ట వేయటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.సున్నిపెంట అంబేద్కర్ సెంటర్, బస్టాండు, జాతీయ రహదారి అయినటువంటి వెస్టన్ కాలనీ, రింగ్ పార్క్, ఆవుల మందలు రోడ్లపై తిష్ట వేస్తున్నాయి ద్విచక్ర వాహనదారులు ఆవులు ఎక్కడ దాడి చేస్తాయో అని బిక్కుబిక్కుమంటూ వాహనాలు నడపవలసిన పరిస్థితి నెలకొంది.శ్రీశైలం క్షేత్రాన్ని శనివారం,ఆదివారం మరియు సెలవు రోజులలో సందర్శించే భక్తులతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం జరుగుతుంది రోడ్ల పైన ఆవులు తిష్ట వేయడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగి వాహనాలు గంటల తరబడి రోడ్ల పైన నిలిచిపోవడం జరుగుతుంది.పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదలవద్దు, వదిలిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని పోలీస్ వారు హెచ్చరించిన ఫలితం లేకపోయింది. గ్రామ సచివాలయం ఉద్యోగులు స్పందించి రోడ్ల పైన తిరుగుతున్న ఆవులను శ్రీశైలం గో సంరక్షణశాలకు తరలించాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

## కల్తీ కల్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పోలీస్, ఎక్సైజ్ అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

జిల్లాలో లైసెన్స్ పొంది ఉన్న కల్లు దుకాణాల్లో కల్తీ జరగకుండా చూడాలని, కల్తీ కల్లును అమ్మే వారి పై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చెయ్యాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఎక్సైజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో లైసెన్స్ పొంది నడుస్తున్న కల్లు దుకాణాలలో కల్తీ జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ మంగళవారం తన ఛాంబర్ లో పోలీస్, ఎక్సైజ్ అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లాలో గద్వాల్ ,ఆలంపూర్ నియోజక వర్గలలో అనుమతితో నడుస్తున్న కల్లు దుకాణాల వివరాలు, కల్తీ జరిగేందుకు అవకాశం ఉన్న అంశాలు, ఇతర వివరాలు ఎక్సైజ్ అధికారులు జిల్లా ఎస్పీ కు వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని కల్లు దుకాణాలలో కల్తీ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని , అందుకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందని, పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో జిల్లా లో కల్తీ కల్లు సరఫరా , రవాణా, వినియోగ నివారణకు కృషి చెయ్యాలని అన్నారు.రెగ్యులర్ గా కల్లు దుకాణాలలో, కల్లు డిపోలలో తనిఖీలు చెయ్యాలని, అనుమానం ఉండే దుకాణాలలో శాంపిల్స్ ను సేకరించి ల్యాబ్ పరీక్షల ద్వారా కల్తీ కల్లు ను గుర్తించాలని, అందుకు కారకులైన వారి పై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చెయ్యాలని, అనుమతి లేని కల్లు దుకాణాలు ఎట్టి పరిస్థితులలో నడవకుండా నిఘా ఉంచి నియంత్రించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో డిఎస్పీ సత్యనారాయణ, గద్వాల్,ఆలంపూర్, శాంతి నగర్ సిఐ లు భీమ్ కుమార్, రవి బాబు, టాటా బాబు, గద్వాల్,ఆలంపూర్ ఎక్సైజ్ సిఐ లు గణపతి రెడ్డి, హన్మ నాయక్, ఎస్సై లు వెంకటేష్, వీరేష్ లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి.. ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఏ.సి.ఆర్ కాలనీలో గల మున్సిపల్ పార్కులో చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మొక్కను నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, మోముల స్వాతి రాజ్ కుమార్, శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు మొముల రాజ్ కుమార్, పరశురాం నాయక్, స్థానిక నాయకులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేత
బుధవారం జూలై 31,2024



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## బషీరాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ నారాయణరెడ్డి






అక్షర విజేత ,తాండూరు:
బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూర్ రూరల్ సిఐ అశోక్ తో కలిసి తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి కి ఎస్ఐ రమేష్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో గౌరవ వందనం చేసి పూల బోకెన్ ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలు కేసులకు సంబంధించిన వివరణ అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంలో ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు పక్కనే ఉండడం వల్ల కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి అని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారునికి మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి, డయల్ నెంబర్ 100కు చేసిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలి అన్నారు.నిఘా ఏర్పాటు చేయాలని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల విగ్రహాలపై ప్రత్యేకంగా ప్రత్యేక నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సైబర్ నేరాలు బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేటట్లుసూచనలు చేయాలి, గ్రామాలలో సిసి కెమెరాలు ఉండేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బషీరాబాద్ ఎస్సై రమేష్ కుమార్ ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి.. ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఏ.సి.ఆర్ కాలనీలో గల మున్సిపల్ పార్కులో చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మొక్కను నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఏ.సి.ఆర్ కాలనీలో గల మున్సిపల్ పార్కులో చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మొక్కను నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, మోముల స్వాతి రాజ్ కుమార్, శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు మొముల రాజ్ కుమార్, పరశురాం నాయక్, స్థానిక నాయకులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి వెంకటేశ్వర మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో 10 కిలోల కణితి తొలగింపు

### దేవరకొండ లో ఎన్నో సార్లు కణితిని తొలగించిన డాక్టర్ రాములు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
మాడుగుల మండలానికి చెందిన మహిళ నేనావత్ పద్మ భర్త కోటేశ్వరరావు మాన్య తండాకు చెందిన మహిళ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పి కడుపు ఉబ్బడముతో బాధపడుతున్న డాక్టర్ని సంప్రదించి సిటి స్కానింగ్ చేయగా కడుపులో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. ఆసుపత్రి సర్జన్ డాక్టర్ రాములు నాయక్, మత్తు వైద్యుడు డాక్టర్ రేణు గోపాల్ నాయక్ ఆపరేషన్ చేసి 10 కిలోల కణితిని విజయవంతంగా తొలగించినారు. ఆపరేషన్ సిబ్బంది , మోతిలాల్ నాయక్ రాంబాబు నాయక్ రాంబాబు సౌజన్య జయరాం పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకి కణితిని తొలగించడం అని డాక్టర్ రాములు నాయక్ తెలిపారు. ఆపరేషన్ విజయవంతం చేసినందుకు గాను రోగి బంధువులు డాక్టర్ రాములు నాయక్ కూ హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు

## కల్లుపాక ఎదురుగా ఉన్న పాఠశాల అనుమతులు రద్దు చేయాలి

### డిఈవో కు ఫిర్యాదు చేసిన ఎఐఎస్ ఏ జిల్లా కార్యదర్శి జ్వాల



అక్షరవిజేత, నిజామాబాద్ ప్రతినిధి
: నిజామాబాద్ నగరంలోని దుబ్బ ప్రాంతానికి సమీపంలో కల్లుపాక ఎదురుగా ఏర్పాటు చేసిన గిర్వానీస్కూల్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలని ఎఐఎస్ ఏ జిల్లా కార్యదర్శి జ్వాల మంగళవారం డిఈవో కు కలిసి ఫిర్యాదు చేశారు. విద్యాసంస్థలకు స్కూల్ ముందర కల్లుపాక ఉన్నదని స్కూల్లో చదివే విద్యార్థినిలకు రక్షణ కరువవుతుందని పది రోజుల క్రిందట మండల విద్యాశాఖ అధికారి రామారావు కి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కనీసం సమాధానం కూడా చెప్పకుండా దాటి వేస్తున్నారు ఇది దారుణం అన్నారు. ఇప్పటికే ఎంతో జాగ్రత్తలు తీసున్నపటికిని ఏదో ఒక అమ్మాయి ల మీద దాడులు జరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో కల్లుపాక ఎదురుగా ఉన్న స్కూల్ కి ఇచ్చిన పర్మిషన్ నీ వెంటనే రద్దు చేసి , వేరే చోట పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పరిసర ప్రాంతాలు కూడా ప్రభావాన్ని చూపుతాయని కాబట్టి ఆ కల్లుపాక ఎదురుగా పరిమిషన్ క్యాన్సిల్ చేసి మరీ చోటైన ఇవ్వాలని లేనిపక్షంలో ఆ యొక్క గీర్వని స్కూల్ నుంచి కల్లుపాక ముందర నుంచి తీసివేసే వరకు ఉద్యమాలు ఆపమని ఆమె అన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని కనీసం జిల్లా విద్యాశాఖ అధికారి ఆ స్కూల్ కి వేరే చోట పర్మిషన్ ఇవ్వాలని కల్లుపాక ముందర నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మేఘన పాల్గొన్నారు.

## ప్రజల మేలుకోసమే రైతు రుణమాఫీ




అక్షర విజేత ఎర్రుపాలెం:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండవ విడత లక్ష 50 వేల రూపాయలు లోపు రుణమాఫీ విడుదల సందర్భంగా ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామపంచాయతీ రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ రెండవ విడత మంగళవారం విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి తిలకించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మేలు కోసం ఈ ప్రభుత్వం ఎంతగా తపిస్తుందో చెప్పటానికి గర్వపడుతున్నామని రైతులు పైపడిన భారం తొలగిపోతుందని హర్షం వ్యక్తం చేశారు.ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు చివరకల్లా రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేసి తీరుతామని చెప్పినట్లుగానే ఆగస్టు కంటి ముందుగానే రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి అని నిరూపించిందని పునరుద్ఘాటించారు.రుణమాఫీ కే పరిమితం కాకుండా రైతు బీమా ప్రీమియం డబ్బులను సైతం రైతుల పక్షాన ప్రభుత్వ చెల్లిస్తుందని తెలిపారు. అనంతరం రైతు రుణం తీర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి,బండారు

## బాధితుడిని పరామర్శించిన నాయకులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్లో నిన్న రాత్రి షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన అప్నా బజార్ మంగళవారం టీపీసీసీ మెంబర్ ఆర్షద్ హుస్సేన్నాయకులతో కలిసి పరిశీలించారు. బాధితుడు షఫిక్ ను హైమద్ పరామర్శించి, విషయాన్ని ఫోన్ ద్వారా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలియజేశారు. ఆయనసానుకూలంగా స్పందించి అతడికి ప్రభుత్వం నుంచి సాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని మంగళవారం ఉదయం ప్రముఖ పురాణ ప్రవక్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించు కున్నారు.ఆలయ మర్యాదలతో చాగంటి కి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించనైనది. స్వామి స్థల పురాణం , ఆలయ విశిష్టత గురించి అర్చకులు వివరించారు. ఇంత మహత్యం గల ఆలయ దర్శన భాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందని చాగంటి తెలిపారు.ఇంతటి ఆలయ చరిత్ర గురించి తన పురాణ.. ప్రవచనాల ద్వారా అనంతగిరి ఆలయం గురించి భక్తులకు వివరిస్తానని చాగంటి తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎన్. పద్మనాభం చాగంటికి స్వామి వారి శేషవస్త్రం,స్వామి వారి చిత్రపటం ద్వారా సన్మానించారని ఆలయ ఈ వో టి.నరేందర్ తెలిపారు.

## ఆశ వర్కర్ల అరెస్టులును కండించిన : చిన్నంబావి మండల మాజీ ఎంపిపి,మాజీ జడ్పిటీసి





అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని ఆశ వర్కర్లు హైదరాబాదులోని తెలంగాణ మెడికల్ ఆఫీసు ముందు చేపట్టిన శాంతియుత మహాధర్నకు బయలుదేరిన ఆశా వర్కర్లను చిన్నంబావి మండల పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు ఆశ వర్కరర్లకు యిచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలనిఆశా వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు.అధికార పార్టీ నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఆశా ఉద్యోగస్తులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అన్నీ చిన్నంబావి మండల మాజీ య%శీ%పిపి సోమేశ్వరమ్మ,మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ ఆరోపించారు.కనీసం తమ సమస్యల గూర్చి చెప్పుకునే హక్కు కూడ లేదా కడుపు మండి చాలి చాలని జీతం తమకు యిచ్చిన మాట నెరవేర్చాలని హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట మెడికల్ ఆపీస్ ముందు శాంతి యుతముగా ధర్నా చేయడానికి బయలు దేరిన ఆశ ఉద్యోగస్థులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.పోలీస్ స్టేషన్ ముందు ఫోటోలు దింపి నేరస్థులుగా పరిగానించే విధముగా అవమానిచడం ఎంతవరకు సమంజసమ%శీ%టూ ఇదేనా అధికార పార్టీ కొత్త మార్పు అంటూ మాజీ ఎంపిపి,మాజీ జడ్పిటీసి,ఆవేదన వ్యక్తం చేశారు.

## సిపిఎం పోరుబాట జయప్రదం చేయండి.

### భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ పిలుపు



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
సిపిఎం పోరుబాట పేరుతో ఆగస్టు 1 నుండి 10వ తేదీ వరకు కర్తవ్యాలు జిల్లాలోని 14 మండలాలో గ్రామాలలో ప్రతి కుటుంబం తిరిగి ఇండ్ల స్థలాలు, రైతు రుణమాఫీ, పంటల ఇన్సూరెన్స్, ఇందిరమ్మ ఇండ్ల పథకం,రేషన్ కార్డులు వ్యవసాయ కూలీలకు పెండింగ్ ఉపాధి డబ్బులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు అధ్యయనం చేసి స్థానిక పంచాయతీ కార్యదర్శులకు, తహసిల్దార్ల కు మెమోరండాలి ఇవ్వడం జరుగుతుంది. ప్రజలు కదిలే సమస్యలపై ఆ దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తాము. కార్యకర్తలు దళాలు గా ఏర్పడి సిపిఎం పోరు బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎండి జబ్బర్ సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపు ఇచ్చారు.

## దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల,జన గణన - స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం..



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల,జన గణన - స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బీసీలను కులాల వారిగా లెక్కించి సంఖ్యను చెప్పకుండా రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాలలో ఎదగకుండా తొక్కి వేస్తున్నారని బిసిలకు చట్టసభలో రిజర్వేషన్లు లేకపోవడం ఎలక్షన్ ముందు అధికారంలోకి రావడానికి బీసీల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో కరీంనగర్ బహిరంగ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. అధినాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందివారికి న్యాయం చేస్తామని చెప్పారు.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. అధినాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందివారికి న్యాయం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో 42% రిజర్వేషన్లపై సవితి తల్లి పై ప్రేమ చూపినట్టే చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది సరైన పద్ధతి కాదు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల జరపాలని లేనట్లయితే ప్రజా కోర్టులో చూసుకుంటామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, బి ఆర్ పి అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, బిజెపి నాయకులు నక్క వెంకటేష్ యాదవ్,టిడిపి నాయకులు వసుకుల కృష్ణయ్య, సిపిఐ నాయకులు జ్యోతి బస్ నేత, ఆంజనేయులు,కొండా లలిత,చొల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి నేత , పగిడిమర్రి సత్యమూర్తి నేత, గాజుల మురళి నేత, రాచమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెల్ల కృష్ణ చారి, చేరిపల్లి విజయలక్ష్మి,ముసిని సత్యం నేత , గౌరోజు బ్రహ్మాచారి, కూరెళ్ళ రామకృష్ణ చారి, జిల్లా రాములు, మేజర్ సంఘం నాయకులు వెంకటయ్య, పూసల సంఘం అధ్యక్షులు రఘు, వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ,వనం బుచ్చయ్య నేత,ముసిని వీరయ్య నేత,వనం శ్రీను నేత,ఏరువా కృష్ణ నేత , కర్నాటి సత్యనారాయణ నేత తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై రైతులకు ఎలాంటి సందేహాలు ఉండరాదు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పంట రుణమాఫీ పై రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం రైతు నేస్తం పథకం ద్వారా రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాన్ని రైతులు, పిఎసిఎస్ చైర్మన్లు, వ్యవసాయ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆన్ లైన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రైతులకు ఎలాంటి సందేహం ఉండకూడదు అన్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు అర్హులైన లబ్ధిదారులకు రుణమాఫీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల రుణమాఫీ చేయడంలో భాగంగా మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 46633 మంది లబ్ధిదారులకు 256.26 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రెండవ విడత రుణ మాఫీలో భాగంగా జిల్లాలో 26438 మంది లబ్ధిదారులకు 262.64 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రుణ మాఫీ అయిన రైతులు కొత్తగా రుణాలు పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పంటలు పండించుకుంటూ వృద్ధిలోకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రైతుల దయవల్లే ప్రజలకు ఎన్నో అవసరాలు తీరుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు రైతుల సమస్యలను తెలుసుకొని నివృత్తి చేసేందుకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.వికారాబాద్ జిల్లాకు రైతు రుణమాఫీ కింద 262.64 కోట్ల నిధులు విడుదల వికారాబాద్ జిల్లాలో రైతు నేస్తంలో భాగంగా రెండవ విడత పంట రుణ మాఫీ కింద లక్షా 50 వేల లోపు ఉన్న రుణాలకు గాను 262.64 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడతలో జిల్లా వ్యాప్తంగా 26438 రైతు కుటుంబాలు లబ్ధి పొందాయి. జిల్లాలోని వికారాబాద్ నియోజక వర్గంలో 7442 మంది లబ్ధిదారులకు 74.95 కోట్లు, తాండూర్ నియోజక వర్గంలో 5376 మంది రైతులకు 52.93 కోట్లు, పరిగి నియోజక వర్గంలో 6166 మంది రైతులకు 62.06 కోట్లు, కొడంగల్ నియోజక వర్గంలోని కొడంగల్ , బొమ్మరస్ పేట్ , దౌల్తాబాద్ మండలాలకు సంబంధించి 6057 మంది రైతులకు 61 కోట్ల రుణ మాఫీతో పాటు చేవెళ్ల నియోజకవర్గం లోని నవాబ్ పేట మండలంలోని 1397 మంది లబ్ధిదారులకు 11.7 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగింది. రుణ మాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పిఎసిఎస్ చైర్మెన్ లు సత్యనారాయణ, లక్ష్మా రెడ్డి, మొగులయ్య, సంతోష్ రెడ్డి, జయకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# మానవ అక్రమరవాణా నేరం

## అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
మానవ అక్రమ రవాణ ఘోరమైన నేరమని అకింత స్వచ్ఛంధ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ అన్నారు. జులై 30 మానవ అక్రమ రవాణ దినోత్సవానికి పురస్కరించుకుని మంగళ వారం వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా యూనిట్ (ఏ హెచ్ టీ యు) వారితో పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాలలో అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మార్కెట్లో వ్యాపారంలో కొనేవారు. అమ్మేవారు, వస్తువులు వున్నట్లుగానే మానవ అక్రమరవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తులను బెదిరించి పని చేయించడం, బలవంతంగా పని చేయించడం కూడా చట్ట రీత్యా నేరమని సూచించారు. అదే విధంగా అధికారంతో సిబ్బందిని లేదా ఇతరులను అధికారం అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేయటం కూడా చట్టరీత్య మని పేర్కొన్నారు. తోటి సిబ్బందితో లేదా మహిళలతో అసభ్యంగా ప్రవర్తించటం కూడా నెరమన్నారు. అబద్ధాలు చెప్పి మాయ మాటలు చెప్తూ పిల్లలను, మహిళను, వ్యక్తులను అవహరించటం వంటి అంశాలు అక్రమ రవాణా కొరకు ప్రేరేపించటంలో భాగం అవుతుందని ఇది కూడా చట్ట ప్రకారం నేరమని తెలిపారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసులకు 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. అదే విధంగా గ్రామంలో బాల్య వివాహాలు జరుగుతున్న సంచారాన్ని , బాల కార్మికులుగా పని చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే 1098 నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ టీ యు ఏ ఎస్ ఐ రాంచందర్, హెడ్ కానిస్టేబుల్ అలిమొద్దీన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జాక వెంకటేశం, అంకిత సంస్థ కో ఆర్డినేటర్ సంజీవ రావు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న సునీల్ రెడ్డి



అక్షరవిజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చరణ్ తండ్రి అంత్యక్రియల్లో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం చరణ్ తండ్రి మృతి విషయం తెలుసుకుని బాల్కొండ నియోజకవర్గ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అంక్సాపూర్ గ్రామంలో మృతదేహానికి పూలమాలలు, అంత్యక్రియల్లో దహనం కార్యక్రమాలు చేసే వరకు ఉండి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిఅందించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అంక్సాపూర్ గ్రామంలో మృతదేహానికి పూలమాలలు, అంత్యక్రియల్లో దహనం కార్యక్రమాలు చేసే వరకు ఉండి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిఅందించారుఈ కార్యక్రమంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## గుండెపూడి మీదిగాసూర్యాపేట బస్సు నడపాలి..!

### -సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు వినతి



అక్షర విజేత మరిపెడ:- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామం మీదుగా మహబూబాబాద్ టు సూర్యాపేట వరకు ఆర్టీసీ బస్సును నడపాలని సిపిఎం గ్రామ శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం మహబూబాబాద్ లోని ఆర్టీసీ డిపో మేనేజర్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నాయకులు గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ మహబూబాబాద్ టు సూర్యపేట వయ గుండెపుడి, బురహాన్ పురం గ్రామాల మీదుగా గతంలో ఆర్టీసీ బస్సు నడిచేదని, ఈ బస్సు రద్దు చేయడంతో విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, ఈ బస్సు నడిపించాలని దీంతో కాలేజీ స్కూలుకు వెళ్లే విద్యార్థులకు, ప్రయాణికులకు ఇబ్బందులేకుంట ఉంటుందని వారు వివరించారు. సర్వే చేసిన అనంతరం బస్సు నడుపుతామని డిపో మేనేజర్ వర్క్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు ఎస్.కె షరీఫ్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గా గద్దే శ్రీనివాసరావు నియామకం



అక్షర విజేత, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన అభివృద్ధి కమిటీ ఎంపిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెన్నేటి ఛత్రపతిశివాజీ అధ్యక్షతన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థుల తల్లితండ్రుల సమక్షంలో మంగళవారం జరిగింది జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గద్దే శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పెన్నేటి ఛత్రపతి శివాజీ, మహిళా ప్రతినిధి పుట్టా వీరమణి, గౌరవ ప్రతినిధి దుగ్గిరాల వీరసత్యం, సభ్యులుగా తలారి నాగేశ్వరరావు, దాసరి సుధాకరన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శివాజీ తెలిపారు

## మానవ అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి




మనుషులను అపహరించి, వేర్వేరు ప్రాంతాల్లో విక్రయించడం చట్టరీత్యానేరం. మానవ అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి స్పష్టం చేశారు. మంగళవారం గద్వాల్ రైల్వే స్టేషన్ లో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ , కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాని నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం 1956 ప్రకారం మానవ అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులకు కనీసం ఏడు సంవత్సరాల నుంచి జీవితకాలం జైలు శిక్ష విధించబడుతుంది అని తెలిపారు. పిల్లలను అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహం, లైంగిక వేధింపులు ఎదురైతే 1098 మరియు100, నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ నరసింహ, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ సహదేవుడు, సభ్యులు శైలజ, జయభారతి,ఆర్ పి ఎఫ్ ఎస్సై అసదుల్లా మరియు ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ శ్రీనివాసులు, వెంకటయ్య, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, రైల్వే సిబ్బంది,కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది మద్దిలేటి, వడ్డే లత, విజ్జూ లతా, ధనలక్ష్మి, సఖి కేంద్రం సీఏ కవిత, కేస్ వర్కర్ స్వాతి, రైల్వే ప్రయాణికులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




అక్షరవిజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ బస్టాండ్ లో మోర్తాడ్ మండల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రయాణికులకు, స్థానికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల లయన్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, కోశాధికారి సామ శ్రీనివాస్, కార్యదర్శి పబ్బ సంజీవ్, ప్రోగ్రాం చైర్మన్ నిమ్మ రాజారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మామిడాల మనోహర్, అజారి శ్రీధర్, దడివే మోహన్ లు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ డైరెక్టర్ జి.బాబురావు పుట్టినరోజును పురస్కరించుకొని మోర్తాడ్ మండలబస్టాండ్ లో గల ప్రయాణికులకు, వచ్చి పోయే ప్రయాణికులకు, బస్టాండ్ లోకి వచ్చే బస్సులను ఆపి ఆర్టీసీ డ్రైవర్ కం, కండక్టర్లతోపాటు ప్రయాణికులకు సైతం అన్నదానం నిర్వహించారు, అంతేకాకుండా బస్టాండ్ ప్రాంతంలో గల దుకాణదారులు, ఆటో యూనియన్ డ్రైవర్, ఆటో టాక్సీ యూనియన్ డ్రైవర్లు, ప్రయాణికుల కు అన్నదానాన్ని అందజేశారు. అన్నదానంతోపాటు, భోజనం చేసిన ప్రయాణికులకు ప్రతి ఒక్కరికి ఫిల్టర్ వాటర్ తాగునీరు అందజేశారు. లయన్స్ క్లబ్ మోర్తాడ్ మండల వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ జి. బాబురావు పుట్టినరోజు వేడుకలను మండల లయన్స్ క్లబ్ వారు ఘనంగా నిర్వహించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామాలలో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించిన చౌట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు



అక్షరవిజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని చౌటుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ సుప్రియ గ్రామాలలో సీజనల్ వ్యాధులపై సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది పని తీరు పట్ల సందర్శించి చౌట్ పల్లి వైద్య అధికారి డాక్టర్ సుప్రియ పరిశీలించారు. మంగళవారం చౌట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోగల ఆయా గ్రామాలలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సుప్రియ పర్యటించి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు గురికాకుండా ఉండేందుకై, ఇంటింటికి తిరుగుతూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి తొట్టెలలో గాని, కుండీలలో గాని నీటి నిల్వ ఉంచుకోవద్దని, రోజురోజు నీటిని కుండీలలో నుండి తొలగిస్తూ, నేటి కుండీలను, తొట్టిలను శుభ్రం చేసి ప్రతిరోజు నీరు నింపుకోవాలని, వాటిపై కప్పు ఏర్పాటు చేసుకోవాలని డాక్టర్ సుప్రియ ఆయా గ్రామాల కుటుంబ సభ్యులకు వివరించారు. వర్షాకాలంలో పిల్లలకు, పెద్దలకు, ప్రతి ఒక్కరికి జ్వరాలు, వీస జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పరిశుభ్రత పాటించాలని, తినే భోజనం పట్ల జాగ్రత్త వహించాలని, చిరు తిండి గాని, బయటి తిను బండారు గాని తినవద్దని ఆమె సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే గా పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను సైతం దోమలు పెరగకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సుప్రియ వివరించారు. జ్వరాల బారిన పడినవారు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకుంటే, రోగాలను దూరం చేయవచ్చు అన్నారు. అన్ని ఆస్పత్రుల్లో చికిత్సకు అవసరమయ్యే మందులను సైతం అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, ఏ.ఎన్..ఎం. గీత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం విద్యార్తులకు అవగాహన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైనారిటీ స్కూల్ %డ% కాలేజ్ లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమం భాగంగా ఎస్ఐ సోనియా మాట్లాడుతూ,, ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగు తున్నాయని సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళా బృందం, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

### నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





అక్షరవిజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్నా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డి ని కలిసి అర్బన్ నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అర్బన్ లో రోడ్స్ %డ%డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉన్నాయని నగరంలో తాగునిటీ సమస్య స్టాంవాటర్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అంశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ చర్చించారు. ఎస్ డీఎఫ్ ఫండ్ కింద పది కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. దీంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## బీజేపీ శాసనసభ పక్ష నేత కాటిపల్లికి కృతజ్ఞతలు

### విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: సోమవారంజరిగిన శాసనసభ సమావేశాలలో తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆన్ మ్యాన్డ్ కార్మికులను టీజీ ఎన్ పి డి సి ఎల్ లో ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించిన్నటుగా..టీజీ ఎన్ పి డి సి ఎల్ సంస్థలో కూడా అన్ మ్యాన్డ్ కార్మికులను క్రమబద్దికరించాలని కామరెడ్డి ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నేత కాటిపల్లి వెంకటరమణారెడ్డి అసెంబ్లీ సమావేశాలలో ఆన్ మ్యాన్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గలమెత్తి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాడాన్ని ఆన్ మ్యాన్డ్ కార్మికుల పక్షాన స్వాగతిస్తున్నామని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
బుధవారం జూలై 31,2024

## అభివృద్ధి పనుల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ లో నూతనంగా అధికారంలోకి వచ్చినరాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన మహోత్సవ కార్యక్రమాన్ని మొక్కలు నాటింప చేయడమే కాకుండా, వాటిని సంరక్షించి పెద్దవిగా అయ్యేలా ప్రతిరోజూ పరిరక్షించాలని మోర్తాడ్ మండల ఎం.పీ. ఓ. శ్రీధర్ మండల కార్యదర్శిలకు సూచించారు. మంగళవారం రోజున మోర్తాడ్ మండల సమావేశం హాలులో మండల కార్యదర్శులతో పారిశుధ్యం, పరిశుభ్రత, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులపై, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కుటుంబానికిగ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు సబ్సిడీ డబ్బులు అందిస్తున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి అమలయ్యేలా చూడాలన్నారు. 200 యూనిట్ల లోపు గల ప్రతి కుటుంబానికి ఉచిత జీరో విద్యుత్ బిల్లు అందేలా కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు గురికాకుండా పారిశుద్ధం, పరిశుభ్రత ప్రతిరోజు పరిశీలించాలని మోర్తాడ్ మండల ఎం. పి.ఓ.సూచించారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న పాఠశాలల అమ్మ ఒడి అమ్మబడి మరమ్మత్తు పనులు సకాలంలో నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ గడువు పెంపు

### నియోజవర్గ ఇన్చార్జ్ డి సువర్ణరాజు



అక్షర విజేత, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం లోని జనసేన పార్టీ వాలంటీర్లకు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులకు ముఖ్య నాయకులు లకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ఆదివారం సాయంత్రంతో ముగిసిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆగస్టు 5వ తారీఖు వరకు పొడిగించుచున్నట్లు జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించారు గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు. పేర్కొన్నారు. ఇచ్చినటువంటి అవకాశాన్ని. వాలంటీర్ మరికొంత సమయాన్ని యజ్ఞంలా భావించి అన్ని వర్గాల ప్రజలను ఈ క్రియాశీలక సభ్యత్వం తీసుకునేలా, ఆసక్తి ఉన్న వారందరినీ జనసేన వైపు అడుగులు వేయిస్తూ వారితో సభ్యత్వ నమోదుచేయించవలసిందిగా మరియు గతంలో సభ్యత్వం తీసుకున్న వారందరితో రెన్యువల్ కూడా చేయించే దిశలో అడుగులు వేయాలని సభ్యత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న వాలంటీర్స్ కి తెలియజేస్తున్నాము అని గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు తెలిపారు.

## దేవరకొండలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం..



దేవరకొండ పట్టణంలోఅన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలలో పేషెంట్లకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. ఘట్టమనేని బాబురావు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభాకర్, నిరంజన్, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతరకరమైన కోనో కార్పస్ చెట్టులను తొలగించాలని మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయుత....

అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణలో వున్న కొనాకార్పస్ప్రాణాంతరకరమైనవి కావడం వలన వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దేవరకొండ వారికి వినతి పత్రం అందజేయడం అయినది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...కోనో కార్పస్ చెట్లు రోడ్డు మధ్యలో డివైడర్ లలో జనావాసం ఉన్నటువంటి కాలనీ ప్రాంతాలలో ఇతర ప్రాంతాలలో కూడా రోడ్ల పక్కన ఈ మొక్కలు ఉండడం వలన అవి విడుదల చేసినటువంటి విష పదార్థాలు మానవాళికి వైద్యశాస్త్ర పరిశోధనలో ఉదర మరియు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తాయని తెలియపరిచినారు పక్షులు కూడా జీవ మనగడే అంతమయ్యేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది భూగర్భ జలాలు కూడా అడుగంటే పరిస్థితి ఏర్పడుతుంది.మొత్తం జీవ యావత్తుకే ప్రమాదం ఏర్పడేంత పరిస్థితి ఏర్పడుతుంది కొన్ని రాష్ట్రాల్లో పూర్తిగా ఈ మొక్కలను తొలగించినారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రాణానికి హాని కలిగించేటటువంటి మొక్కలను తొలగించాలని మున్సిపల్ కమిషన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, కౌన్సిలర్ గాజుల మురళి,కౌన్సిలర్



జయప్రకాష్,రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, చేరుపల్లి జయలక్ష్మి, ముసిని సత్యం,గౌరోజు బ్రహ్మచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ, సయ్యద్ అజ్మతుల్ల,కూరెళ్ళ రామకృష్ణ చారి,మోతిలాల్,దేవకమ్మ,రాజేశ్వరి, అనిత,మానస, రామకృష్ణ, తోటపల్లి శ్రీనివాసులు, వనం ప్రవంతి,వెంకటాచారి, దామోదర్, జంపాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

అక్షరవిజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్ రై తు వేదిక భవనంలో వ్యవసాయ అధికారుల, రెవెన్యూ ఆధ్వర్యంలో రెండవ విడత ఒక లక్ష 50 వేల రుణమాఫీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి సీ.ఎం. రేవంత్ రెడ్డి నేరుగా రైతు ఖాతాల్లో 1,50,000 రుణమాఫీ డబ్బులు వేయడం జరిగిందని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. రెండో విడత రుణమాఫీ డబ్బులు 1,50,000 రైతుల ఖాతాల్లో నేరుగా సీఎం రేవంత్ రెడ్డి జమ చేయడం సందర్భంగా మోర్తాడ్ మండలంలోని రైతు వేదిక భవనంలో, మెండోరా మండలం ఎల్కటూరు రైతు వేదిక భవనంలో, మండల కేంద్రమైన ముప్కాల్ రైతు వేదిక భవనంలో, మండల కేంద్రమైన వేల్పూర్ రైతు వేదిక భవనంలో, భీంగల్ మండలం చెంగల్ గ్రామ రైతు వేదిక భవనంలో, మండల కేంద్రమైన బాల్కొండ రైతు వేదిక భవనంలో, మండల కేంద్రమైన కమ్మర్ పెల్లి రైతు వేదిక భవనంలో వ్యవసాయ అధికారుల, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండో విడత రైతు రుణమాఫీ 1,50,000 మాఫీ డబ్బులను చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి కాంగ్రెస్, నాయకులు మండల రైతులు మాట్లాడి హర్షం చేశారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా సునీల్ కుమార్ రెడ్డితో పాటు,



మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు, బాల్కొండ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లోని రైతు వేదిక భవనంలో ఆయా మండలాల, గ్రామాల ,కాంగ్రెస్ నాయకులు, రైతులు 1,50,000 రుణమాఫీ సందర్భంగా విచ్చేసి సీఎం రేవంత్ రెడ్డి తో కాన్ఫరెన్స్ ముఖాముఖి మాట్లాడి రైతులు ముఖ్యమంత్రికి రైతు రుణమాఫీ సకాలంలో చేసినందుకు, ఇచ్చిన మాట మేరకు రుణమాఫీ చేస్తున్న నేపథ్యంలో రైతులు సీ.ఎం. రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి దేశంలోనే ఏ. రాష్ట్రంలో, ఏ. ప్రభుత్వం, ఏ. సీ.ఎం. అమలు చేయని విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేసి అందిస్తున్న ఘనత ఏకైక తెలంగాణ సీ.ఎం. రేవంత్ రెడ్డి కే ఘనత దక్కిందన్నారు. రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కృషి కృషి చేస్తుందని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తో,పాటు ఆయా గ్రామాల మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు రైతులు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ తో పాటు రైతు బీమా సైతం అమలు చేస్తున్నారని, త్వరలోనే రైతు బీమా సైతం అందిస్తారని, రైతులకు, విత్తనాలు, ఎరువులు సబ్సిడీ కింద అందిస్తున్నారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజున 1,50,000 రైతులకు రుణమాఫీ చేయడం పట్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష , కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తాజామాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా మండలాల, గ్రామాల రైతులు, ఆయా మండలాల తాజామాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా మండలాల, గ్రామాల రైతులు, ఆయా మండలాల ఏ.ఈ.వోలు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే రికార్డు

### -తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్న

### -మొగుళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: స్వతంత్ర భారతచరిత్రలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం తలపెట్టలేనంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రికార్డు నెలకొల్పిందని మొగుళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న అన్నారు. మంగళవారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొలి విడతలో రూ.1లక్షలోపు రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసిందని, రెండో విడతలో రూ.1.50లక్షల లోపు రుణాల మాఫీ కింద 12 రోజుల వ్యవధిలోనే లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.12,224 కోట్లను జమ చేసి రైతుల కళ్ళలో ఆనందం వెల్లి విరిసేలా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు సోదరులంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచే రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులు జమ అయ్యే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మాట ఇచ్చిన విధంగా ఆగస్టులోనే మూడో విడత చేపట్టి మొత్తం రూ.31వేల కోట్ల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేయలేదని, ఆ ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వానికే దక్కడం తెలంగాణ వాదిగా తనకు గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల దృష్టితో చూడబోదని, అన్నదాతలు బాగుండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. నాటి నెహ్రూ కాలం నుంచీ నేటి రాహుల్ గాంధీ తరం వరకు కాంగ్రెస్ పార్టీ చరిత్ర పొడవునా రైతు పక్షపాతిగానే కొనసాగుతోందని మోటే ధర్మన్న గుర్తుచేశారు. తెలంగాణలో గత ప్రభుత్వం పదేండ్లలో పట్టుమని లక్ష రూపాయాల రుణమాఫీ కూడా సజావుగా చేయలేకపోయిందని, గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారాన్ని నిభాయిస్తూనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ.2లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ కోసం 12 రోజుల్లోనే రూ.12వేల కోట్లు సమకూర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి నాటి నెహ్రూ కాలం నుంచీ నేటి రాహుల్ గాంధీ తరం వరకు కాంగ్రెస్ పార్టీ చరిత్ర పొడవునా రైతు పక్షపాతిగానే కొనసాగుతోందని మోటే ధర్మన్న గుర్తుచేశారు. తెలంగాణలో గత ప్రభుత్వం పదేండ్లలో పట్టుమని లక్ష రూపాయాల రుణమాఫీ కూడా సజావుగా చేయలేకపోయిందని, గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారాన్ని నిభాయిస్తూనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ.2లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ కోసం 12 రోజుల్లోనే రూ.12వేల కోట్లు సమకూర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జులై 18న మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో రూ. 6034.96 కోట్లు జమకాగా, నేడు (జులై 30న) రెండవ విడతలో 6,40,223 మంది రైతుల ఖాతాల్లో రూ. 6190.01 కోట్లు జమ అవుతున్నాయని, ఆగస్టు పూర్తయ్యేలోపే చివరిదైన మూడవ విడతలో ఆగస్టు పూర్తయ్యేలోపే చివరిదైన మూడవ విడతలో 17,75,235 మంది రైతుల ఖాతాల్లో రూ.12224.98 కోట్లు జమ చేయడంతో రూ.2లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తికానుందన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 31,2024
హైదరాబాద్

# మహిళా సంఘాల ఆర్థిక అభివృద్దే లక్ష్యంఇంచార్జి ఏపీఎం పంగ లింగం



అక్షర విజేత నంగునూరు :-
నంగునూర్ మండల కేంద్రంలో మహిళా సమైక్యభవనంల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యమని ఇన్చార్జ్ ఏటీఎం పంగ లింగం అన్నారు మంగళవారం మండల కేంద్రమైన నంగునూర్ లోని మండల సమైక్య కార్యాలయంలో వెటర్నరీ డాక్టర్ రామ్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి లతో కలిసి మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా ప్యాడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తీసుకొని యూనిఫాంల స్టిచ్చింగ్, మహిళ క్యాంటిన్స్, డైరి యూనిట్స్, పెరటి కోళ్ల పెంపకం కార్యక్రమాలతో ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచేందుకు ప్యాడ్ గేదెలు కొనుగోలు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు మండలంలో 162 మంది లబ్ధిదారులను గుర్తించటం జరిగిందన్నారు. గుర్తించిన లబ్ధిదారులకు 1గెదకు రూ,,లు 93000 చొప్పున స్త్రీ నిది ద్వారా ఋణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇట్టి ఋణాలు 48 వాయిదాలలో చెల్లించాలన్నారు. లబ్ధిదారులు గేదెలను తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ లు మల్లేశం శ్రీనివాస్ రెడ్డి సాయిలు మండల సమైక్య పాలకవర్గం భాగ్యలక్ష్మి జ్యోతి సిబ్బంది బాలరాజ్ ముజామిల్ వివిధ గ్రామాల మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు

# పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

## ఏటి ఆంజనేయులుసమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుల



అక్షర విజేత నంగునూరు:-
నంగునూరు మండలం పాలమాకుల గ్రామాన్ని మండలం చేయాలని గత 40 సంవత్సరాల నుంచి గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్న ఏ పాలకులు కూడా కనువిప్పుగా మారడం లేదు గత ప్రభుత్వం పాలమాకుల గ్రామం పట్ల వివక్ష చూపుతో రాష్ట్రంలో ఎన్నో గ్రామాలను మండలంగా ప్రకటించారు కానీ పాలమాకుల గ్రామాన్ని మాత్రం మండలం చేయలేకపోయారు మాజీ మంత్రి హరీష్ రావు గారికి పాలమాకుల ప్రజల పట్ల ఎందుకంత వివక్ష అని ప్రశ్నించారు గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీకి పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించడం పెద్ద కష్టమైన పనేమీ కాదని దయచేసి ఇప్పటికైనా పాలమాకుల గ్రామాన్ని మాత్రం మండలం చేయలేకపోయారు మాజీ మంత్రి హరీష్ రావు గారికి పాలమాకుల ప్రజల పట్ల ఎందుకంత వివక్ష అని ప్రశ్నించారు గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీకి పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించడం పెద్ద కష్టమైన పనేమీ కాదని దయచేసి ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరిచి పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరారు లేని పక్షంలో పాలమాకుల గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని పాలమాకుల కేంద్రంగా మండలం సాధించేవరకు నిరాహార దీక్ష చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నూనె కుమారస్వామి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీనివాస్ కు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



అక్షర విజేత, గోపాలపురం,
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం నూతనంగా ఎన్నికైన యర్నగూడెం జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్గా నియమితులైన గద్దే శ్రీనివాసరావు ను గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మండల తెదేపా అధ్యక్షులు ఆంద్రు అనిల్ నాయకులు పెన్మత్స సుబ్బరాజు బొల్లిన విజయభాస్కర్ తదితరులు అభినందనలు తెలిపారురాజకీయ కుటుంబ నేపథ్యంగల కళాశాల నూతన చైర్మన్ శ్రీనివాస్ జిల్లా తెదేపా ఆర్గనైజింగ్ సెక్రటరీ తెలుగు రైతు ఉపాధ్యక్షునిగా గతంలో బాధ్యతలు నిర్వహించారు కళాశాలలో తరగతి గదులు నిర్మించాల్సిన అవసరం ఉందని కళాశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి కమిటీ కృషి చేస్తుందని శ్రీనివాస్ తెలిపారు

# మురికి నీటితో నిండి ఉన్న మోరీలు

## పట్టించుకోని అధికారులు స్పెషల్ ఆఫీసర్లు



అక్షర విజేత కొండపాక
కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జయశంకర్ నగర్ కాలనీలో ని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మోరీలలోని చెత్తా చెదారంతో నిండిన మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసన వస్తుంది. చాలా దోమలు కూడా ఉన్నాయి.దోమల వలన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పైగా వర్షాకాలం, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి.గత రెండు నెలల నుంచి చెబుతున్నా కూడా సెక్రెటరీ సర్పంచుల పాలన పోయి స్పెషల్ ఆఫీసర్లు వచ్చినా కూడా పట్టించుకోవడం లేదు నిమ్మకు నీరెత్తినట్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది చెప్పింది వింటున్నారు. జయశంకర్ నగర్ కాలనీలోని వీధిలైట్లు లేక రెండు నెలలు అవుతున్న ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు సీసీ కెమెరాలు లేవు గతవారం రోజుల క్రింద కాలనీలో ఇండ్లలో దొంగలు పడ్డా కూడా వీధిలైట్లు సీసీ కెమెరాలు ఫుటేజీ గురించి పట్టించుకునే అధికారులే లేరు. కాలనీలోని వాసులు చాలా భయభ్రాంతులకు గురవుతున్నారు. అని కాలనీ ప్రజలు తమ బాధను వెల్లబోసుకున్నారు .ఈ విషయంపై అధికారులు ఎలాంటిచర్యలు తీసుకుంటారు అని వేచి చూడాల్సి ఉంది

# రైతుల మేలుకోసమే రైతు రుణమాఫీ!

## పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం పి ఎస్ సి ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం పి ఏ సి ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోసమే రైతురుణమాఫీలను అమలు చేసిందని అన్నారు. అనంతరం డిసిసిబి వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ పై ఎలాంటి సందేహాలు ఉండరాదని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను బ్యాంక్ అధికారులు సంప్రదించాలని రైతులకు సూచించారు. అనంతరం పిఎసిఎస్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణకర్ మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు కొత్తగా రుణాలు పొందే అవకాశం ఉందని ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .రైతులు మంచి పంటలు పండించుకుంటూ రైతులు వృద్ధి లోకి రావాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మధు, పిఎసిఎస్ డైరెక్టర్లు యాద గౌడ్, బలవంత రెడ్డి ,సునీత బిక్షపతి, కుమ్మరి వీరస్వామి, మిగతా డైరెక్టర్లు, మరియు రుణమాఫీ లబ్ధి పొందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగ మహేష్ కు మాతృవియోగం

## -మృతదేహాన్ని సందర్శించి..పూలమాలవేసి.. ఘనంగా నివాళులర్పించి..కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న దొమ్మాటి సాంబయ్య



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగ మహేష్ తల్లి లక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. కాగా పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య తన సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకుని..మొట్లపల్లి గ్రామంలోని వంగ మహేష్ స్వగృహంకు చేరుకొని..మృతదేహానికి పూలమాలవేసి..ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా దొమ్మాటి సాంబయ్య మాట్లాడుతూ..వంగ మహేష్ తల్లి లక్ష్మి మరణం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దొమ్మాటి సాంబయ్య వెంట మేకల కేదార్ యాదవ్, రఘుపతి రెడ్డి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# చలో హైదరాబాద్ కు తరలిన పంచాయతీ కార్మికులు



అక్షర విజేత కొండపాక
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కొండపాక మండలం నుంచి మంగళవారం తరలివెళ్లారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించాలని శాంతి యుతంగా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరని, మా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా ధర్నా జరుపుకుందాం అంటే ప్రభుత్వము అరెస్టులు చేయడం తగదన్నారు . వెంటనే అరెస్టు చేసిన వారిని వదిలిపెట్టి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, జాలిగామ ప్రభాకర్, నాయకులు గొడుగు నారాయణ తదితరులు ఉన్నారు.

# కొన్యాల గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రమాదం పొంచి ఉంది

**పాఠశాల పక్కన ఉన్న ట్రస్పార్మర్ విద్యుత్ షాక్ వల్ల రెండు మేకలు మృతి**

**మేకల మృతి తొ ఆర్థిక నష్టం బోరున విలపించిన మేకల పెంపకం దారుడు**

**రిస్క్ లొ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల ప్రాణాలు**

**వేరే చోటుకు తలించాలని స్థానికులు డిమాండ్**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
మంగళవారం నాడు కొన్యాల గ్రామంలో కరెంటు షాక్ తగిలి ఒక మేక చనిపోయింది. నాగముల పాపయ్య అనే వ్యక్తి మేకలు పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన జీవనాధారమైన మేకలను మేపటానికి గ్రామం నుండి తీసుకెళ్తుండగా స్కూల్ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ 33/11 కెవి లైన్ ట్రాన్స్ఫార్మర్ కు పడి మేక మృతి చెందింది. గత ఐదు రోజుల క్రితమే ఒక మేక మృతి చెందగ ఆదివారం నాడు మరొక మేక చనిపోయింది. రెండు మేకలు కరెంటు షాక్ తగిలి మరణించడం తొ మేకల పెంపకం దారుడుకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. నిరుపేద అయిన మేకల పెంపకం దారుడు మేకల చనిపోవడం తొ బోరుమని విలపించాడు. అంతే కాకుండా ఈ ట్రాన్స్ఫార్మర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకు అనుకోని ఉంది. అభంశుభం తెలువని చిన్నపిల్లలకు ఈ ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రమాదం పొంచి ఉందని స్థానికులు మీడియాకు తెలిపారు. ప్రాణాపాయ కారకంగా మారిన ఈ ట్రాన్స్ఫార్మర్ ని తక్షణమే ఇక్కడి నుండి వేరే చోటుకు కు మార్చాలని గ్రామస్తుల కోరుతున్నారు. మరింత ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

# జిల్లాలో కొత్తగా 331 మందిపై హిస్టరీ షీట్స్ ఓపెన్

**సత్ ప్రవర్తన కలిగిఉన్న రౌడీలు, కేడిలు మరియు సస్పెక్ట్ ల హిస్టరీ షీట్స్ క్లోస్**

**సత్ప్రవర్తన కలిగి ఉన్న వారితో ఫ్రెండ్లీగా ఉంటాం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠినంగా వ్యవహరిస్తాం**

**గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకై 8712656777కు సమాచారం అందించండి**

**జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీలు, కేడిలు మరియు సస్పెక్ట్ లకు సబ్-డివిజన్ల వారీగా కౌన్సిలింగ్ నిర్వహిస్తూసత్ ప్రవర్తన కలిగి ఉన్న రౌడీలు, కేడిలు , సస్పెక్ట్ ల హిస్టరీ షీటర్లను క్లోస్ చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి సాగు, అక్రమ రవాణా, రాబరీ, పగలు, రాత్రి దొంగతనాలు, కమ్యునల్ అఫెండర్స్, మహిళలపై జరుగుతున్న నేరాలలో యాక్టివ్ గా ఉన్న, అలవాటుపడిన 331 మంది నేరస్తులపై హిస్టరీ షీటర్లను ఓపెన్ చేసినట్లు ఎస్పీ రూపేష్ వివరించారు. జిల్లాలో గంజాయి సాగు, అక్రమ రవాణా చేసినా, అమ్మినా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలవాటుపడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ నమోదు చేసి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉన్నట్లైతే %టా-ఛీఝఎ%: 8712656777కు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, సామాన్య ప్రజల జీవన విధానానికి ఇబ్బందులు కలుగజేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, చట్టానికి లోబడి ఉన్నవారితో ఫ్రెండ్లీగా ఉంటామన్నారు. జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అత్యవసర సమయాలలో డైల్ 100 లేదా సంగారెడ్డి జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సంపాదించాలని సూచించారు. మీ చుట్టూ జరిగే వివిధ రకాల నేరాల గురించి, అవగాహన కలిగించే ఉపయోగకరమైన అప్డేట్స్ కొరకు సంగారెడ్డి జిల్లా పోలీస్ వాట్స్ ఆప్ చానెల్ ను ఫాలో అవ్వాలని ఆయన సూచించారు.

# అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాల పండుగ





అక్షర విజేత సంగారెడ్డి:
మంగళవారం నాడు ఆషాడ మాసం సందర్భంగా పిఎస్ఎంఎల్ కాలనీలో 9 వ వార్డు కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు నిర్వహించారు. సదాశివపేటలోని పి ఎస్ ఎం ఎల్ కాలనీలోని మహిళలందరూ బోనాలను ముస్తాబు చేసి కాలనీలో వీధి వీధినా బోనాల ఊరేగింపుతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీలోని యువకులు బోనాల సందర్భంగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ, మహిళలు బోనాలు ఊరేగించి అమ్మవారికి బోనాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి వీరన్న కాలనీలోని పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

**కార్మికులను అరెస్టు చేయడం హేమమైన చర్య**

**కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి**

**అమ్ముల బాల్ నరసయ్య**



అక్షర విజేత కొండపాక
గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్ మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను ఎక్కడికి అక్కడ ముందస్తు,అక్రమ అరెస్టులు చేయడం తగదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ఖండించారు.
గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పనులను గుర్తించైనా వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.గ్రామాలు గాని ప్రభుత్వం గాని నిలకడగా ఉంటాయని,లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని మండిపడ్డారు. కరోనాకాలంలో వారి ప్రాణాలను అరచేతుల పెట్టుకొని గ్రామాలను శుభ్రపరుస్తూ ప్రజలకు కరోనా రాకుండా కాపాడారని గుర్తు చేశారు.కార్మికుల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీపర్పస్ విధానం తీసుకువచ్చి కార్మికుల ప్రాణాలను తీస్తున్నారని అన్నారు.అయినా కార్మికులకు ఎలాంటి బీమా సౌకర్యం ఇవ్వకుండా ఆరోగ్య భీమా వర్తింప చేయకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు.వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కార్మికులతో ప్రజలను మమేకం చేసి సమ్మె, పోరాటాలకు పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## బీసీల హక్కులను కాలరాస్తున్న సర్కార్ ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికయ్యాక మరో మాట బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటారా ?



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి
బీసీల హక్కులను కాలరాస్తున్న సర్కార్ ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికయ్యాక మరో మాట బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటారా ఇది ముమ్మాటికి చాలా అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల లోపు ఓ బి సి డిక్లరేషన్ చేసి ,బీసీ కుల గణన చేసి బీసీలకు అదనంగా కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతామన్నారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాలలో బీసీ డిక్లరేషన్ పై ఊసే ఎత్తలేదని బీసీలకు ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉన్నందున ఎవరు ప్రశ్నించలేరని ఇప్పుడు ప్రభుత్వం మనసులో ఉన్న దురుద్దేశం బయటపడిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం మొండి చేయి చూపించడం ఇది బీసీలపై తీవ్ర వివక్ష చూపించడమేనని ఇది తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవాన్ని నయవంచన చేయడమేనని బీసీల నోటికాడి ముద్ద లాగి ఇతరులకు లబ్ధి చేకూర్చడమే అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ఓబీసీ కుల గణన నిర్వహించిన తర్వాతే ఎలక్షన్లకు వెళ్లాలని బీసీల హక్కుల సాధన కోసం బీసీలందరూ ఏకమై 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

## అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మరియు మున్సిపల్ అధికారులు తో సమీక్ష సమావేశం.......

**కుటమిసభ్యులు రామకృష్ణుడు, అశోక్ బాబు.**



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపల్ అధికార్లు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు పట్టణ టీడీపీ నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.లోగడ యనమల చేసిన సూచనలకు అనుగుణంగా కుడా వైస్ చైర్మన్ తుని మున్సిపాలిటీకి కోటి యాభై లక్షలు మంజూరు పత్రాలను సమావేశం ముందు ఉంచారు.ఈనిధుల్లో ఇసుకలో పేట సమీపంలో గల స్మశాన వాటిక అభివృద్ధికి 70 లక్షలు, కొత్త ఉప్పరగూడెం లో సిమెంట్ రోడ్డు అభివృద్ధి పనులకు 80 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించిన యనమల ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు మాజీ చైర్మన్ ఇనుగంటి గంటి సత్యనారాయణ, కుసుమంచి సత్యనారాయణ, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, నార్ల రత్నాజీ, మేకా రామ్మూర్తి ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED

విజేత
బుధవారం జూలై 31,2024
హైదరాబాద్

## రోడ్డు నిర్మాణా పనులకు సేకరించిన భూములపై రైతులతో ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ సమావేశం




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం లో ఎన్. హెచ్. 63, నంబర్ జాతీయ రహదారి పెరికిట్ నుండి మంచిర్యాల వరకు నిర్మించే రోడ్డు వెడల్పు నిర్మాణం పనులలో భాగంగా మోర్తాడ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికై మోర్తాడ్ గ్రామ శివారు ప్రాంతంలో రైతుల నుండి సేకరించిన నిమిత్తం మంగళవారం ఆర్మూర్ డివిజన్ రెవెన్యూ అధికారి ఆర్డిఓ రాజా గౌడ్ , మోర్తాడ్ తాసిల్దార్ సత్యనారాయణ సమక్షంలో మోర్తాడ్ తోపాటు, మోర్తాడ్ మండలంలోని దొనకల్, గాండ్లపెట్ రైతులతో భూ సేకరించిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ రెవెన్యూ అధికారి ఆ.ర్డి.ఓ. రాజా గౌడ్ తో పాటు, భూసేకరణ అధికారి, భూ సేకరించిన రైతులకు సమావేశం నిర్వహించి, భూ సేకరణకై రైతులకు అందించే నష్టపరిహారం పై రైతుల అభిప్రాయాలను, రాత పూర్వకంగా దరఖాస్తులను,వినతి పత్రాలను ఆర్డీవో రాజా గౌడ్ భూ బాధిత రైతుల విజ్ఞప్తులను స్వీకరించడం జరిగింది. అంతేకాకుండా రైతులు భూ కోలతలకు వ్యత్యాస విషయంలో, ఎంజాయ్ మెంట్ కి సంబంధించిన విషయంలో, రోడ్డుకు సేకరించబడిన భూమిలో కలిగిన విలువైన బోర్లు, బోరు బావులు, పైప్ లైన్లకు సంబంధించిన వివరాలను కూడా ఆర్మూర్ డివిజన్ రెవెన్యూ అధికారి రాజా గౌడ్ పూర్తిస్థాయి వివరాలను రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. భూ సేకరణ రైతుల సమావేశంలో మోర్తాడ్ మండల తాసిల్దార్ జి సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ సుజాత, ఆర్. ఐ. సర్వేయర్లు, దొనకల్, గాండ్ల పెట్, మోర్తాడ్, భూ బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కంచర్లకు సినారె పురస్కారం



అక్షర విజేత విశాఖ బ్యూరో:: జ్ఞాన పీట్ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణరెడ్డి 94 వ జయంతి సందర్భంగా ప్రకటించిన సీనారే ఆత్మీయ పురస్కారాన్ని సమాజ సేవకు విశేష సేవ అందిస్తున్న ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా. కంచర్ల అచ్యుతరావుకు సోమవారం సాయంత్రం డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళా పీఠం వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అందజేశారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ సమాజ సేవకు విశేష సేవలను అందిస్తున్న కంచర్ల అచ్యుతరావుకు సినారె రె ఆత్మీయ పురస్కారాన్ని అందజేయడం హర్షనీయమని అన్నారు, అలాగే తమ సాహిత్యం ద్వారా తెలుగు పాటకు జీవం పోసిన మహనీయులు, ఆత్రేయ, సినారె అని కొనియాడారు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాజీ శాసనసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఖ్యాతిగాంచిన గాయకులతో పాడించి ఆకట్టుకోవడంలో నిర్వాహకుల కృషి ని అభినందించారు, పురస్కార గ్రహీత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ సి నారాయణ రెడ్డి పేరిట అవార్డు లభించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు, కళల్ని, కళాకారుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు, పీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పైడా కృష్ణ ప్రసాద్, సూరపనేని విజయ్ కుమార్, గ్రంధి విష్ణు, ఉసిరికల చంద్రశేఖర్, చెన్న తిరుమలరావు, శోభన్ ప్రకాష్, ఎస్ ఎస్ ఎన్ రాజు, ఉమా మహేష్, వ్యాఖ్యాతగా వ్యవహరించిన లక్ష్మీ స్వరూప పాల్గొన్నారు.



# ఫిక్స్డ్ వేతనం లేక అల్లాడుతున్న ఆశల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా,,?

**గత ప్రభుత్వ నిర్ణయాలు ఈ ప్రభుత్వం అమలు చేస్తుంది తేడా ఏమీ లేదు,,,?**

**అరెస్టులపై ఉన్న దృష్టి సమస్యపై ఎందుకు లేదు**
**అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు,,,?**


**కార్మిక ఉద్యమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం**

**ఆశ వర్కర్ల సమస్యపై ధర్నా సందర్భంగా అక్రమ అరెస్టును ఖండించండి**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
ఆశ వర్కర్ల ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సమస్యలు పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న నాయకులను ఉదయం 5 గంటల నుంచి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం ఇదేమి ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలో ఉన్నామా ఇంకా ఎక్కడైనా ఉన్నాము మార్పు అంటే ఇదేనేమో మరి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్ల కు ఫిక్స్డ్ వేతనం 18000 వేల రూపాయలు ఇవ్వాలని,%ఖాళీ,జూ×% సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెన్ఫిట్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం అక్టోబర్ లో ఆశాలు 15రోజులపాటు సమ్మె చేస్తే ఆరోగ్య కమిషనర్ పై సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది,కానీ అది ఇప్పటి వరకు అమలు చేయడం లేదని అన్నారు.నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు తమ మ్యానిఫెస్టోలో ఆశాలకు 18000 వేలు వేతనం పెంచుతామని,ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,ఆ హామీలను వెంటనే అమలు చేయాలని ,ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ ఆశలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశలకు ప్రతి నెల 2వ తేదీన పారితోషికాలు చెల్లించాలి,గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు 50లక్షల ఇన్సూరెన్స్ %+ూ% ను జారీ చేయాలి,మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి,ఆశలకు %ూచీవీ,+చీవీ% గా ప్రమోషన్ కల్పించాలని,ఆశలతో స్పూటం డబ్బాలు మొయినచకూడదని,ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలని, ఆశలపై అధికారుల వేధింపులు ఆపాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాల సమస్య పై ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాని హెచ్చరించారు.

# తుని ఏరియా ఆసుపత్రికి మహార్దశ..........



అక్షర విజేత కోటనందూరు.
తుని ఏరియా ఆసుపత్రికి మహార్ధశ పట్టనుంది.గ్రామీణులకు అపర సంజీవిని ఉండాలన్న ధృఢ సంకల్పంతో శాసన మండలి సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆసుపత్రికి కాయకల్ప చికిత్స చేపడుతున్నారు శిధిలావస్థకు చేరిన భవనాలు, అధ్వానంగా ఉన్న శానిటేషన్ తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్నను క్యాంప్ కార్యాలయానికి పిలిపించుకుని సమీక్షించారు.భవనాల దుస్థితిపై ఆరా తీసిన యనమలకు డాక్టర్ స్వప్న వివరించారు.దీనిపై స్పందించిన భవనాల మరమ్మతులకు సిఎస్ఆర్ కింద కోటి యాభై లక్షలు మంజూరు చేయాలని యనమల కలెక్టర్ ను కోరారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిధులు మంజూరుకు అంగీకరించారు.ఇక శానిటేషన్ మెరుగు పర్చాలని,పని చేయని సిబ్బందిని ఉపేక్షించ వద్దన్నారు.వైద్య సేవలపై ఆరోపణలు రాకుండా సర్కార్ వైద్యం పేదలకు పూర్తి స్థాయిలోఅందాలని రామకృష్ణుడు ఆదేశించారు.త్వరలోనే సమర్ధవంతమైన నాయకత్వం గల ఆసుపత్రి అభివృద్ది కమిటీ ఏర్పాటు చేసే యోచనలో యనమల ఉన్నారు

# సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరణ చేసేందుకు బిజెపి కంకణం కట్టుకుంది

## - సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య




అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు బిజెపి భారీ కుట్రలు చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వ బొగ్గు బ్లాకుల వేలానికి నిరసనగా సింగరేణి పరిరక్షణ కొరకు సిపిఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియను చేపట్టిందని ఇప్పటికే రాష్ట్రంలో శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ లను వేలం వేశారని పూర్తిగా సింగరేణి నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తెలంగాణలో నాలుగు బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని ఆయన విమర్శించారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించిన బొగ్గు గనుల వేలం ప్రక్రియలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనడం సరైనది కాదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి వేలం పట్ల తమ వైఖరి వివరించాలని సింగరేణి సంస్థను కాపాడడం కోసం సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మీద పోరాడాలని ఆయన సూచించారు. సింగరేణి సంస్థను ఏర్పాటు చేసిందే బొగ్గు బ్లాకుల తవ్వకాల కోసమని అలాంటి బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం తన కార్పొరేట్ భక్తిని చాటుకుంటోందని అన్నారు. సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహిస్తున్న దేశభక్తిగీత పోరాటంలో అన్ని పక్షాలు కలిసి రావాలని జాతి సంపాదన కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సిపిఎం నిర్వహిస్తున్న బస్సు యాత్ర గత నెల 29వ తేదీన ప్రారంభం కావడం జరిగిందని ఆగస్టు మూడో తేదీన జిల్లాకు వస్తుందని 5వ తేదీన ముగింపు సభ కొత్తగూడెంలో ఉంటుందని తెలిపారు. ఈ సభకు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఆరోగ్య సేవలు

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు ఆ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం విద్యార్థులతో కలిసి రేగళ్ల పిహెచ్సి పరిధిలోని మంగళవారం పెద్ద తండా గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్న ఎంబీబీఎస్ విద్యార్థులు ఇంటింటికి సర్వే నిర్వహించి జనాభా వివరాలు ఆంత్రోపోమెట్రీ కొలతలను నమోదు చేసి గ్రామంలోని కుటుంబ సభ్యులందరికీ అంటువ్యాధులు దీర్ఘ కాలిక వ్యాధుల పట్ల వైద్య సేవలు అందించారు. 340 కుటుంబాలలో1298 మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనిత యెల్డి, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ మనోహర్ ప్రకాష్, డాక్టర్ భూపతి రెడ్డి, డాక్టర్ జశ్వంత్, ఎమ్మెస్ డబ్ల్యూ భద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్స్ ఆమని, కృష్ణవేణి, ల్యాబ్ టెక్నీషియన్ విష్ణు సహాయక సిబ్బంది డాక్టర్ భూపతి రెడ్డి, డాక్టర్ జశ్వంత్, ఎమ్మెస్ డబ్ల్యూ భద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్స్ ఆమని, కృష్ణవేణి, లక్ష్మీభాయ్, ల్యాబ్ టెక్నీషియన్ విష్ణు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 31,2024
హైదరాబాద్

## సిఐటియు, ఆశా కార్మికుల అరెస్టుల పట్ల తీవ్రంగా ఖండన

### -అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరు

**-రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలిలిసిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాజయ్య**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
రాష్ట్రంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసులు ఉదయం 5 గంటలకే సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ఇంటికి వచ్చి అరెస్టు చేయడం జరిగినదని రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య పోలీస్ స్టేషన్లో విలేకరులతోమాట్లాడుతూ ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం రాష్ట్రమంతటా, జిల్లా అంతట కూడా సిఐటియు నాయకులను, ఆశా కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే మహిళలని కూడా చూడకుండా అరెస్టు చేయడమేమి టనీ ఆయన ప్రశ్నించారు, అనేక జిల్లాలో నిన్నటినుండి ఈరోజు ఉదయం వరకు విస్తృతంగా అరెస్టులు చేయడం జరిగిందని అన్నారు పటాన్చెరువు, సంగారెడ్డి, సదసివ పేట్ అనేక ప్రాంతాలలో సీఐటీయూ నాయకులను, ఆశా కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం లాగానే నడవకూడదని ఆయన సూచించారు. గత ప్రభుత్వం కూడా ఉద్యమాలను అణచివేసిందని, ధర్నాలు రాస్తారోకోలు , నిర్వహించకుండా చేసిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తుందని చెప్తున్నప్పటికీ అరెస్టులు ఏంటి అని పోలీసులను పంపడం ఏంటిదని ఆయన ప్రశ్నించారు. పోలీసుల ద్వారా పరిపాలన చేస్తే ఎక్కువ రోజులు అధికారంలో ఉండలేరనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు. చెప్పేది ప్రజాస్వామ్యం, ప్రజా హక్కుల గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో కూడా అదే పద్ధతి ఉండాలని ఆయన అన్నారు. ఆశా సమస్యలు ఇప్పటికైనా అన్ని పరిష్కరించాలని, కార్మికుల ,ప్రజా సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ఉద్యమాలు రావానే విషయం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాడితమని ఆయన తెలియజేశారు. ఆశా కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పరీక్షను రద్దు చేయాలని, అన్ని సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం మీద బురదల్లే ప్రయత్నం మానుకోవాలి

### మైనార్టీ కార్యదర్శి సయ్యద్ సర్దార్



అక్షర విజేత ములకలపల్లి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మైనార్టీ లకు కుట్టు మిషన్లు పంపిణీ గురించి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్. సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. త్వరలోనే అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని. పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మైనార్టీలకు చేసింది ఏమిటి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కలె అప్పుడే అది చేయలేదు ఇది చేయలేదు అని బురద చెల్లె ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు నాడు ఎప్పటికీ పేద ప్రజలకు అన్ని సామాజిక ప్రజలందరికీ అండగా ఉండేది అది కాంగ్రెస్ పార్టీకి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పజిల్ బక్షి. తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం........

## టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు రామకృష్ణుడు.



అక్షర విజేత కోటనందూరు.
2024...25 ఆర్థిక సంవత్సరంలో తుని నియోజవర్గంలో ఎన్ఆర్జీఎస్ ద్వారా 15 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన పనులు అన్నింటిని యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. తుని నియోజకవర్గంలో ప్రతిపాదిత అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు జిల్లా అధికార్లను ఆదేశించారు. తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులతోయనమల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్. ఆర్. జీఎస్...డీఆర్. డీ. ఏ,సహ పలు శాఖాధిపతులు నియోజకవర్గంలో తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను యనమలకు వివరించారు. ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ ఎన్ఆర్జీఎస్ ద్వారా గడిచిన ఆర్థిక సంవత్సరంలోని 6 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో 9 కోట్ల రూపాయలతో మొత్తం 15 కోట్లలో ప్రతిపాదనలను రూపొందించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు ఈ పథకం కింద పేదలకు ఉపాధి గ్రామాల అభివృద్ధి చెంది తద్వారా పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారునిర్ధేశించిన లక్ష్య సాధనలో ముందడుగు వేయాలని, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం చూపితే ఉపేక్షించేది లేదని రామకృష్ణుడు స్పష్టం చేసిన ఆయన విద్యార్థులకు కిట్లు పంపిణీ లో లోటు పోటు లేకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఆగస్టు 1వ తేదీన పెన్షన్ల పంపిణి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని సూచించారు. ఈసమావేశంలోసీనియర్ నేతలు యనమల రాజేష్ సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,గాడి రాజబాబు తదితరులు పాల్గొన్నారు

**సొసైటీ లమొండి బకాయిలను రికవరీ చేయండి.........**
**చోద్యం చేస్తే దండన తప్పదు. యనమల**

తుని నియోజకవర్గం పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో (సొసైటీలు) అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సహకార శాఖ అధికారులను ఆదేశించారు. డిసిసిబి.. సీఈవో,డి సి ఓలతో తుని, కోటనందూరు, తొండంగి సొసైటీల ఆర్థిక వ్యవహారాలపై యనమల సమీక్షించారు. కోటనందూరు సొసైటీలో రెండున్నర కోట్లు, తుని సొసైటీలో కోటి 95 లక్షలు, తొండంగి సొసైటీలో కోటి రూపాయలు బకాయిలు ఉన్నట్లు తేలినందున తక్షణమే వీటిని రికవరీ చేయాలని ఇందుకు సంబంధించిన నివేదికను అంద చేయాలని ఆయన ఆదేశించారు. మొండి బకాయిలు, బినామి రుణాలు రాబట్టడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలకు వెనకాడ వద్దని ఆయన డిసిసిబి సీఈవో, డీసీవోలను ఆదేశించారు.

# రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం 2024

## -కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్







అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతలలో కలిపి మన జిల్లాలో మొత్తం 91 వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57 వేల 857 మంది రైతులలో దాదాపు 51 వేలకు పైగా రైతులకు రూ. 258 కోట్ల 25 లక్షల 75 వేల 451 ల మొత్తం రైతుల ఖాతాలలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34 వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని, పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతలలో కలిపి మన జిల్లాలో మొత్తం 91 వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57 వేల 857 మంది రైతులలో దాదాపు 51 వేలకు పైగా రైతులకు రూ. 258 కోట్ల 25 లక్షల 75 వేల 451 ల మొత్తం రైతుల ఖాతాలలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34 వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని, పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశమై వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు, క్రొత్త ప్రయత్నాలు చేయాలన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్ లు వేయించినట్లు, రైతులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్ లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారులు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వర రావు, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## రైతు రుణమాఫీ మలివిడత నిధుల విడుదల

## జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్






అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ-2024 మలివిడత నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయం ఆవరణ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రుణమాఫీ నిధులను విడుదల చేయగా, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ అందరం నుండి జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధ్యక్షతన లబ్దిదారులైన రైతులు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, బ్యాంకర్లు,ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించి, ముఖ్యమంత్రి సందేశాన్ని తిలకించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లబ్దిదారులైన పలువురు రైతులకు రెండవ విడత రుణమాఫీకి సంబంధించిన చెక్కులను లాంఛనంగా అందజేశారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ద్వారా జిల్లా రైతుల ఖాతాలలో 174.73 కోట్లు రూపాయలు జమ చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా ఈ నెల 18న లక్ష రూపాయలలోపు రుణాలను మాఫీ చేయగా, మలివిడతగా ప్రస్తుతం లక్షా 50 వేల రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసిందన్నారు.

రుణమాఫీ ద్వారా జిల్లాలో మొదటి విడతలో 24398 మంది రైతు కుటుంబాలకు రూ.144.09 కోట్ల మేర లబ్ది చేకూర్చగా, మలివిడతలో 18141 మంది రైతు కుటుంబాలకు రూ. 174.73 కోట్ల నిధులను వారి ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వివరించారు. రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగేలా అధికార యంత్రాంగం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. అయినప్పటికీ ఎక్కడైనా క్షేత్రస్థాయిలో రైతులకు రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ఫిర్యాదులను స్వీకరించి ప్రతి ఒక్క రైతుకు ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, అర్హులైన ప్రతి రైతు ప్రయోజనం పొందేలా బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు అన్నదాతలకు తోడ్పాటును అందించాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతు అసౌకర్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులదేనని స్పష్టం చేశారు.

తొలి, మలి విడతలలో రుణమాఫీ పొందిన రైతులందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా సహకార శాఖ అధికారి ప్రసాద్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీఎస్పీ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరికలు

## పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః

తొర్రూరు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పాలకుర్తిలో నిర్వహించిన ఆత్మీయ ఆహ్వానం కార్యక్రమంలో తొర్రూరు పట్టణానికి చెందిన బిఎస్పి పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పంజా కల్పన, తొర్రూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ జలీల్,బిఆర్ఎస్ 8వ వార్డు అధ్యక్షుడు,మాజీ వార్డు సభ్యుడు కిన్నెర పాండు,ఏఎంసీ మాజీ డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, బిఆర్ఎస్ నాయకులు కొండపల్లి వెంకటాచలం లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా కాంగ్రెస్ నాయకులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,నాయకులు నరేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్ కుమార్,వెంకన్న యాదవ్, బిక్షం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,తొర్రూరు మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రాలను దానం చేసిన మైరాల చక్రరావు

నేత్రాలను దానం చేసిన మైరాల చక్రరావు

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:యర్రవరం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మైరాల చక్రరావు తన మరణానంతరం మరోకరికి కంటీ చూపును అందించాలని ఆక్షాంక్షతో తన నేత్రలను దానం చేశారు. చక్రరావు మంగళవారం ఉదయం వృద్ధప్యతో తన స్వగ్రామంలో మరణించారు.దీంతో రాజమహేంద్రవరంకు చెందిన రాధాకృష్ణ నేత్రాలయం ప్రతినిధులు ఆయన నేత్రాలను (కార్నియా) ను స్వీకరించారు. ఇంటి పెద్ద మరణాన్ని తట్టుకుని తండ్రి మాట ప్రకారం మైరాల కనకరావు,నాగేశ్వరరావు పుట్టెడు దుఃఖాన్ని సైతం లెక్కచేయకుండా తండ్రి కళ్లను నేత్రాలయానికి దానం చేశారు.చక్రరావు నేత్రదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.చక్రరావు యర్రవరం పంచాయితీ వార్డు సభ్యుడుగా 1994 కాలంలో పనిచేశారు.ఆయన కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# విద్యార్థులకు స్కాలర్ షిప్ సర్టిఫికెట్ల అందజేసిన జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

విద్యార్థులకు క్రెడిట్‌యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ సంస్థ ద్వారా స్కాలర్‌షిప్ సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్. మంగళవారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్‌లోని క్రెడిట్‌యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు బి. శృతి (ప్రభుత్వ ఉన్నత పాఠశాల), కె. సింధుజ (ప్రభుత్వ జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల), సుష్మిత (ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల) విద్యార్థినులకు ఇంటర్మీడియట్ చదవడానికి ఒక్కొక్క విద్యార్థికి రూ. 1500లు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ మొత్తం క్రెడిట్‌యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ సంస్థ బెంగళూరు నుండి సి.ఎస్.ఆర్ యాక్టివిటీ ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.డి.యమ్ అయ్యపు రెడ్డి, బ్యాంకర్ల అధికారులు, టీచర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు జనసేన ఆధ్వర్యంలో ఘన సత్కారం





అక్షర విజేత, గోపాలపురం.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు పిఠాపురం ఎమ్మెల్యే సీటు త్యాగం చేసి మరియు జనసేన అధినేత విజయానికి నిర్విరామ కృషి చేసినందుకు గాను ఆయనకి సత్కార సభ ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ నాయకులు తెలిపారు. జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు మరియు పార్టీ నాయకులు వర్మకు దేవరపల్లి నుండి ఎర్నగూడెం మీదుగా త్యాజంపూడి. వరకు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం ఎస్ వి ఎస్ ఎన్ వర్మను కూటమి నాయకులు గజమాల వేసి జ్ఞాపికతో సత్కరించారు. సన్మాన గ్రహీత పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ త్యాజంపూడి జనసేన పార్టీ నాయకులు మరియు ప్రజలు తనను ఆదరించి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి కలయికకు పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేశారని అన్నారు. అలాగే అమ్మ ఒడి పథకం కింద జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లాగా ఒకరికి మాత్రమే అమ్మ ఒడి కాకుండా కుటుంబంలో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో కూడా జనసేన టిడిపి భాజపా కలిసే వెళ్లాలని అన్నారు. అనంతరం గోపాలపురం నియోజవర్గ ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు మాట్లాడుతూ జగన్ సిద్ధం సిద్ధం అంటూ ప్రసారం చేసిన ఆ పార్టీని ప్రజలు సమాధి చేశారని అన్నారు. త్యాగాలనుంచి వచ్చే విజయమే శాశ్వతం అని అన్నారు. పవన్ కళ్యాణ్ గెలుపుకు కృషిచేసిన వర్మను అభినందించారు అలాగే అద్వానంగా ఉన్న ఎర్నగూడెం త్యాజంపూడి రహదారిని త్వరలోనే పునర్ నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణరాజు మాట్లాడుతూ. పిఠాపురంలో వర్మ త్యాగ ఫలితమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేశం అధ్యక్షులు ఆంద్రు అనిల్, కొయ్యలమూడి చినబాబు. గన్నిమన్ని హరికృష్ణ, పెనుమత్స సుబ్బరాజు, బిజెపి నాయకులు శెట్టిపల్లి నాగరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, చప్పటి శివ నాగ ప్రసాద్, ముమ్మిడి సత్యనారాయణ, కా ళ్ల వెంకటరత్నం, తదితర జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
బుధవారం జూలై 31,2024

# రైతులు సంక్షేమం కొరకే రుణమాఫీ - జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్







అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
రైతులు రుణమాఫీని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొని మాట్లాడారు.

జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా రెండో విడత నిధుల విడుదలలో భాగంగా 1,50,000 లోపు రుణాలు ఉన్న రైతులు అందరికీ తమ ఖాతాల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రెండో విడత రైతు రుణమాఫీలో 16377 మంది లబ్ధిదారులకు గాను 137,21,96,477 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు తమ ఇల్లు పొలాలలో నీటి కుంటలు ఏర్పాటుకు ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆ నీటి కుంటల్లో ప్రభుత్వం తరఫున ఉచితంగా అజోల్ల నాచు పెంపకం చేపట్టమన్నారు. నీటి కుంటలో కొర్రమీను చేపలు పెంపకం ప్రయోగత్మకంగా చేపట్టాలన్నారు. దీని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. రైతులు పశు సంపద సంరక్షణలో భాగంగా పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకోవాలని ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలకు తిరిగి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పాతూరు గ్రామంలో రైతులు చేపలు పెంపకం చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెంలోని రైతులు బాతులు పెంపకం ద్వారా మంచి లాభాలను గడిస్తున్నారని దేశంలోని చాలా రాష్ట్రాల్లో రైతులు బాతులు పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులు రుణమాఫీ ద్వారా వచ్చిన డబ్బుతో పొలాన్ని సారవంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో రైతుబిడ్డ అంతర పంటలు చేపలు బాతులు పెంపకం తదితర పంటల ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం వ్యవసాయం ద్వారా సంపాదించవచ్చు అని తెలిపారు. రైతులు ధైర్యం చేసి వినూత్న పంటల వైపు అడుగు వేయాలని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీలో ఎటువంటి సమస్య వచ్చినా బ్యాంకర్లు ఏఈఓకు తెలియజేయాలని వారు వెంటనే సమస్యను జిల్లా కార్యాలయానికి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వినియోగించుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతులకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం అధికారులు అన్నివేళలా సిద్ధంగాఉంటారని తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ రెండో విడత నిధులు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన రైతులకు కలెక్టర్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్ఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార అధికారి ఖుర్షిద్, కెవికె శాస్త్రవేత్త లక్ష్మీనారాయణమ్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని భారీ ర్యాలీ

**-తెలంగాణ ఉద్యమకారులఫోరం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం,సంక్షేమం కోసం.**

**-ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి తెలంగాణ ఉద్యమకారుల విన్నపము.**

అక్షర విజేత ఖమ్మం టౌన్:–
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులు తమ కుటుంబాన్ని ప్రక్కన పెట్టి అన్ని తామై వీరోచితంగా పోరాటపటిమను కనబర్చారు. కానీ రాష్ట్రం సిద్ధించాక గత . కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్షధోరని వల్ల ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా నష్టపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలు సంధర్బంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 చదరపు గజాల ఖాళీ స్థలము మరియు ఇంటి నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని మరియు ప్రభుత్వా నామినేటెడ్ పోస్టులలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సంధర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ద్వారా విన్నవించుకుంటున్నాం. తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉద్యమకారులు బొమ్మేరా రామ్మూర్తి , డోకూపర్తి సుబ్బారావు , బత్తిన మధు గౌడ్ , రవిచంద్ర చౌహన్ , పగడాల నరేందర్ , జడల వెంకటేశ్వరావు , షేక్ నాగుల్ మీరా , భట్టు రాజేందర్ నాయక్ , మంచికంటి నరేష్ , లింగనబోయిన సతీష్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , పిట్టల నాగేశ్వరావు , మోదుగు ఆశీర్వాదాం , పసుపులేటి నరసయ్య , చేరుకుపల్లి నాగేశ్వరావు , మిర్యాల నాగరాజు , భూక్యా శ్రీనివాస్ నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , దేవిరెడ్డి విజయ్ , నెల్లూరి అచ్చుతా రావు , పెళ్లూరి విజయ్ కుమార్ , వీరన్న , రమేష్ నాయక్ , తీగలబంజారా






సతీష్ , దరిపల్లి వీరబాబు , బురాన్ , అసిఫ్ , వసీమ్ ఖాన్ , మోతుకూరి వెంకటాచారి , జంగిపల్లి రవి , బలిన భాస్కర్ రెడ్డి , అశోక్ సింగ్ , రామకృష్ణ , కోటేష్ యాదవ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , గ్లోరీ , గద్దల స్రవంతి , అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పమ్మి రవి కళాబృందం తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలన ప్రజాపాలన దరఖాస్తు కే పరిమితం అవుతున్న హామీలు

**రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో నే అబివృద్ధి సాధ్యం.**
**గ్రామ గ్రామాలలో బిజేపీ జేండా ఎగురవేయాలి.**
**జిల్లా ప్రధాన కార్యదర్శి రాము యాదవ్,రాష్ట్ర నాయకులు యు,రమేష్ కుమార్.**



అక్షర విజేత,తాండూరు
రాబోయే ఎన్నికల్లో బాజాపా పటిష్టతకు కృషి చేయాలని పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తాండూరు పట్టణ అద్యక్షుడు నాగారం మల్లేశం ఆద్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాముయాదవ్ జరయ్యారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ నేతలు మాట్లాడుతూ అబద్దపు హామీల కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు. నిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకేళ్ళాలని సూచించారు. కలిసి కట్టుగా కృషి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బిజేపి సత్త చాటాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, మున్సిపల్ లో బిజేపీ సత్త చాటాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నే అర్వులయిన ప్రతి ఓక్కరికి పథకాలు అందుతాయన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరహాలోనే కాంగ్రెస్ కోనసాగుతుందన్నారు. పార్టీ లో పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. దేశం సుబిక్షంగా ఉండాలంటే కేవలం బిజేపి తోనేసాద్యమన్నారు. రాష్ట్ర నాయకులు యు. రమేష్ కుమార్ మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీకి వ్యక్తులు ముఖ్యం కాదు పార్టీ ముఖ్యమన్నారు. జాతీయ వాదసిద్దాంతం బీజేపీ తోనే సాద్యంఅన్నారు. అధికారం కోసం అలోచించే పార్టీ బిజేపి కాదన్నారు. సనాతన సాంప్రధాయాలకు నిదర్శనం భారతీయ జనతా పార్టీ. దేశం పట్ల ఎమాత్రం చిత్తశుద్ధి లేని పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. సోనియా గాంధీ మనదేశం కదాని తెలిపారు. హిందూ ముస్లింల మద్య చిచ్చుపెట్టిన గణతా కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బీజేపీ పార్టీ తోనే అన్ని మతాల అబివృద్ధి కి పెద్దపీట. నిచమైన పాలన కాంగ్రెస్ దే అన్నారు. దేశాన్ని చిన్నబిన్నం చేయాలని కాంగ్రెస్ ఆలోచనలు. ఖుర్చీల కోసం పాకులాడేపార్టీలు కోకోల్లలు. తెలంగాణ లో బిజేపిని మరింత బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన దద్దమ్మ పాలన సాగుతోందన్నారు. అన్ని వర్గాల మేలుకోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనో ఆక్రమంగా ఇసుక మాఫియా, ప్రాంత అబివృద్ధి పై సోయిలేని వ్యక్తులు తాండూరు ను పాలిస్తున్నారు. నియోజకవర్గంలో తాత్కాలికంగా అందుబాటులో అబివృద్ధి లేదన్నారు. తాండూరు రెండవ దుబాయ్ గాగుర్తింపు పోందినప్పటికిని అబివృద్ధి లో శున్యం అన్నారు. తాండూరు నియోజకవర్గ అబివృద్ధి రేవం బిజేపి తోనే సాద్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ ఫీఠం కైవసం చేసుకుందామని పిలుపు నిచ్చారు. అనంతరం బుత్ స్థాయి అద్యక్ష కార్యదర్శులకు ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యూ. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జుంటు పల్లి వెంకట్ ,కౌన్సిలర్ లు అంతారం లలిత,సాహుశ్రీలత, లావణ్య, బాలప్ప ,నాయకులు పూజారి పాండు ,రజనీ ,బంటారం బద్రేశ్వర్ ,శాంతుకుమార్ ,కీరణ్ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలపై పిఈటిలతో సమావేశం

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఆగస్టు 15వ తేదీన నిర్వహించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణపై కొత్తగూడెంలోని వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలతో ఏజిఎం(పర్సనల్) కె.శ్రీనివాస రావు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలతో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకలలో మన సంప్రదాయాలు ఉట్టి పడేలా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో సహాయ పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) కె.శ్రీనివాస రావు, డివైపిఎంలు కే.శివ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, కమ్యునికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, స్పోర్ట్స్ కొ-ఆర్డినేటర్ ఫాస్నెట్,



సేవా కొ- ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలు పాల్గొన్నారు.